www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 109 బుధవారం, సెప్టెంబర్ 02, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad







## యధావిధిగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

### సింగిల్ బెంచ్ తీర్పుపై స్టే విధించిన హైకోర్టు

**హైదరాబాద్,సెప్టెంబర్ 01 :** కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. పథకాల అమలుపై సింగిల్ బెంచ్ ఇచ్చిన స్టేను సీజే ధర్మాసనం రద్దు చేసింది. పథకాలపై స్టే విధించడాన్ని సవాల్‌చేస్తూ ప్రభుత్వం దాఖలుచేసిన అప్పీలుపై హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ పథకాల నిమిత్తం ప్రభుత్వం 2014 నుంచి జారీ చేసిన 8 జీవోలను సవాల్‌చేస్తూ న్యాయవాది విజయ్‌గోపాల్ వ్యక్తిగత హోదాలో దాఖలు

మిగతా2లో...

## కొండా వ్యవహారంపై పంచాయితీ

- కేసీ వేణుగోపాల్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- దాదాపు గంట పాటు జరిగిన సమావేశం
- మంత్రుల పనితీరు, పార్టీ అంతర్గత అంశాలపై రిపోర్ట్




## స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

- బంగారాన్ని అనవసరంగా కొనకండి
- డెస్టినేషన్ పేరుతో విదేశాల్లో పెళ్లిళ్లకు దూరం కండి
- దేశప్రజల సమిష్టి కృషితోనే జిడిపి వృద్ధిరేటు
- దేశ జీడీపీ 7.8 శాతం మేర వృద్ధి సాధించడం గర్వకారణం
- ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ దేశ ప్రజలకు అభినందనలు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01 :** భారత్ సాధించిన వృద్ధి రేటు దేశ సమష్టి శక్తికి నిదర్శనమని భారత ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. నిరాశావాదులు మాత్రం తమ అసత్యాలను వ్యాప్తి చేస్తూనే ఉన్నారని విమర్శించారు. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అడ్డంకుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నప్పటికీ భారత్ మెరుగైన వృద్ధి రేటు సాధించిందని చెప్పారు. ఈ ఏడాది ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో భారత దేశ జీడీపీ ఏకంగా 7.8 శాతం మేర వృద్ధి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు అభినందనలు చెప్పారు. 7.8 శాతం వృద్ధి రేటు నమోదవడంతో దేశవ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోందని అన్నారు. దేశ ప్రజల పట్టుదల, శక్తిసామర్థ్యాలు గొప్పవని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా గడ్డు పరిస్థితులు నెలకొన్నా భారత్ వృద్ధి పథంలో

మిగతా2లో...

## భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ

- రష్యాతో డీల్ కుదుర్చుకోనున్న భారత్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01 :** 'ఆపరేషన్ సిందూర్'లో సమర్థవంతంగా పనిచేసిన రష్యన్ ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థలకు భారత్ మరోసారి కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వీటి అవసరాలు పెంచుకోవాలని భారత రక్షణశాఖ నిర్ణయించి నట్లు సమాచారం. భారత వైమానిక దళం కోసం మరో ఐదు ఎస్-400 వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు జారీచేసిన టెండర్‌కు రష్యా స్పందించినట్లు సమాచారం. ఈ మేరకు 5 కొత్త వ్యవస్థలను భారత్‌కు విక్రయించేందుకు రష్యా అంగీకరించి నట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. భారత సైనిక వ్యవస్థలో 'సుదర్శన్'గా పిలుస్తున్న ఎస్-400..

మిగతా2లో...

## హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

- సింగిల్ జడ్జ్ ఉత్తర్వులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు




## ప్రశాంతంగా గణేశ్ ఉత్సవాలు

### అధికారులు, గణేశ్ ఉత్సవ సమితితో మంత్రి సమీక్ష



**హైదరాబాద్,సెప్టెంబర్ 01 :** సెప్టెం బర్ 14 నుంచి జరిగే గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా, ఉత్సాహపూరిత వాతావరణంలో జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో సన్నాహక సమావేశం జరిగింది. ఉన్నతాధికారులు, భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితితో సమావేశం జరిగిందని

మిగతా2లో...

## ఎంపీ ల్యాడ్స్ నిధులపై దుష్ప్రచారం తగదు

- ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదు
- ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ నివేదికపై బండి



**కరీంనగర్,సెప్టెంబర్ 01 :** ఎంపీ ల్యాడ్స్ నిధుల వినియోగంపై దుష్ప్రచారాలు తగవని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ విడుదల చేసిన నివేదికపై బండి స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా కేటాయిస్తున్న ఎంపీ ల్యాడ్స్ నిధులను వినియోగించు కోవడంలో పార్లమెంట్ సభ్యులు పూర్తిగా వెనుకబడ్డారన్న ఆ సంస్థ నివేదిక సత్యదూరమని బండి సంజయ్

మిగతా2లో...

## కొత్తగూడెం విమానాశ్రయ ప్రతిపాదనపై సానుకూలత

- 7న కేంద్ర సాంకేతిక బృందం పర్యటన
- నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాల పరిశీలన
- సాంకేతిక నివేదిక అనంతరం తదుపరి చర్యలు
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రామ్మోహన్ నాయుడి హామీ




## మత్స్యకారుల కుటుంబాలకు పింఛను పంపిణీ

### మత్స్యకారులతో చంద్రబాబు మాటామంతీ



**నర్సాపురం,సెప్టెంబర్ 01 :** పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజ కవర్గం మొగల్తూరులో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు మంగళవారం పర్యటించారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా మత్స్యకారుల కుటుంబాలకు పింఛను పంపిణీ చేశారు. వేటకు వెళ్లే ఫెర్రీ పాయింట్‌కు ముఖ్య మంత్రి మొదట చేరుకున్నారు. పడవల వద్ద కూర్చున్న పలుగురు మత్స్యకారులతో ముచ్చ టించారు. తిరుమని స్వామి

మిగతా2లో...

# కొండా వ్యవహారంపై పంచాయితీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 01 :** కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. మంగళవారం నాడిక్కడ లోధి రోడ్ లోని కేసీ వేణు గోపాల్ నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. దాదాపు గంటసేపు పార్టీ, పాలనా అంశాలపై చర్చలు జరిపారు. మంత్రి వర్గ విస్తరణ, శాఖల మార్పు, మంత్రి కొండా సురేఖ, ప్రణాళిక సంఘం చైర్మెన్ జీ చిన్నారెడ్డిల తీరుపై క్రమశిక్షణ కమిటీ రిపోర్ట్ నేపథ్యంలో ఈ భేటికి ప్రాధాన్యత సంతరించుకుంది. వెయ్యి రోజుల పాలనపై ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు. మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై ఏం చేయాలనే దానిపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డితో పాటు మరికొందరు నేతలు పార్టీ లైన్ దాటి మాట్లాడుతున్న తీరు, దానివల్ల ప్రభుత్వానికి జరుగుతున్న రాజకీయ నష్టం వంటి అంశాలపై చర్చించారు. ఇలాంటి విషయాలపై పార్టీ అధిష్టానం ఫోకస్ చేయాలనీ సీఎం కోరినట్టు తెలిసింది. రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ దీనిపై లోతైన విచారణ జరిపిన తర్వాతే... నివేదికను అధిష్టా నంకు అందజేసినట్లు వివరించారు. మంత్రుల పనితీరు, పార్టీ అంతర్గత అంశాలపై కేసీకి సీఎం రేవంత్ రెడ్డి రిపోర్ట్ అందజేశారు. ఆయా శాఖల వారీగా పనితీరు వివరాలు, మంత్రుల వ్యవహారం, పార్టీలో మంత్రి పదవులు ఆసిస్తున్న నేతల పేర్లను ప్రస్తా వించినట్లు తెలిసింది. వీటితో పాటు నామినేటెడ్ పోస్టుల భర్తీపైనా చర్చ జరిగింది. సుదీర్ఘ కాలంగా పార్టీ వెన్నంటే ఉన్న సీనియర్లు, యువ నేతలకు అవకాశం కల్పిం చాలని సూత్రప్రాయంగా నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఇదే సందర్భంలో వెయ్యి రోజుల పాలన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న కార్య క్రమాలను తెలియజేశారు.

**నేడు కేసీతో మీనాక్షి నటరాజన్, మహేశ్ కుమార్ భేటి**

పార్టీ లైన్ దాటుతున్న నేతలకు చెక్ పెట్టేలా నేడు అధిష్టానం కీలక సమావేశం నిర్వహించనుంది. పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ నేతృత్వంలో ఏఐసీసీ హెడ్ ఆఫీసులో బుధవారం ఈ భేటి జరగనుంది. ఇందులో పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ లు హాజరుకానున్నారు. ఈ భేటిలో కీలకంగా మంత్రి కొండా సురేఖ, ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డిల అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నట్లు ఏఐసీసీ వర్గాల ద్వారా తెలిసింది. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన తీరుపై రాష్ట్ర వ్యాప్త సంబురాలు, క్షేత్రస్థా యిలో పార్టీని మరింత బలోపేతం వ్యవ హారాలపై చర్చించనున్నారు. పార్టీ చీఫ్ ఖర్గేతోనూ పీసీసీ చీఫ్ భేటి కానున్నారు.

# ఎంపీ ల్యాడ్స్ నిధులపై దుష్ప్రచారం తగదు

(మొదటి పేజీ తరువాయి)

కుమార్ తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ కింద పంపిన ప్రతిపాదనలకు సంబంధించి పనుల పురోగతి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదని పేర్కొన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీ ల్యాడ్స్ కింద రూ.17.50 కోట్లు కేటాయించగా.. అందులో ఇప్పటికే రూ.16.47 కోట్లు వినియోగించామని ఆయన స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన వివరాలను గణాంకాలతో సహా బండి సంజయ్ మీడియాకు వివరించారు. 'కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి గత మూడేళ్లలో కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, హైమాస్ట్ లైట్లు, సీసీ రోడ్ల నిర్మాణాల కోసం స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు 627 ప్రతిపాదనలు కలెక్టర్‌కు పంపాం. ఇందులో కరీంనగర్ జిల్లా నుంచి 313, హన్మకొండ నుంచి 39, జగిత్యాల నుంచి 45, రాజన్న సిరిసిల్ల నుంచి 151, సిద్దిపేట నుంచి 79 పనులకు సంబంధించిన ప్రతిపాదనలున్నాయి. వీటిలో 82.29 శాతం పనులకు ఆయా జిల్లాల కలెక్టర్లు ఆమోదం తెలిపారు. మిగిలిన పనుల మంజూరు అంశం ప్రాసెస్‌లో ఉంది. మొత్తంగా కేంద్రం కేటాయించిన రూ.17.5 కోట్లలో 94.1 శాతం మేరకు అంటే రూ.16.47 కోట్ల నిధులకు సంబంధించిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని కేంద్ర మంత్రి వివరించారు.

ఇందులో 16వ లోక్‌సభ సభ్యుడిగా కొనసాగిన బోయినపల్లి వినోద్ కుమార్ తన ఐదేళ్ల కాలంలో వినియోగించని రూ.2.5 కోట్లను సైతం తాను ఖర్చు చేసినట్లు బండి సంజయ్ తెలిపారు. వాస్తవానికి స్థానిక సమస్యల పరిష్కారానికి సంబంధించి కేంద్రం ఏటా కేటాయిస్తున్న ఎంపీ ల్యాడ్స్ నిధులు సరిపోవడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా నిధులను ఏటా పెంచాలని కోరుతూ ఇప్పటికే ఎంపీల నుంచి కేంద్రానికి అనేక విజ్ఞప్తులు వెళ్తున్నాయని తెలిపారు. అయినప్పటికీ ఎంపీ ల్యాడ్స్ నిధులే ఖర్చు చేయడం లేదంటూ ఎంపవర్డ్ ఇండియన్ సంస్థ ప్రచారం చేయడం అన్యాయమని పేర్కొన్నారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల కేటాయింపు, ఎంపీల ప్రతిపాదనలు, జిల్లా కలెక్టర్ల ఆమోదం, వివిధ శాఖల అధికారుల కార్యాచరణ, అమలు, పనుల పూర్తి వరకు అనేక దశలు ఉన్నాయని తెలిపారు. ఇవేవీ పట్టించుకోకుండా ఏకపక్షంగా పార్లమెంట్ సభ్యులు ఎంపీ ల్యాడ్స్ నిధులనే వినియోగించుకోవడం లేదని ఆరోపణ చేయడమంటే బట్ట కాల్చి మీద వేయడమేనని మండిపడ్డారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో 7 నెలల సమయం ఉన్నప్పటికీ తన వద్ద ఎంపీ ల్యాడ్స్ నిధులే మిగలలేదని, ఆ నిధులకు సంబంధించిన ప్రతిపాదనలన్నీ ఎప్పుడో సంబంధిత జిల్లాల కలెక్టర్లకు పంపామని వివరించారు. స్థానిక సమస్యల పరిష్కారం కోసం తన వద్దకు వచ్చే ప్రజల విజ్ఞప్తులను పరిష్కరించేందుకు అవసరమైన నిధుల కోసం సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ఫండ్స్‌ను కూడా సేకరిస్తున్నామనే విషయాన్ని ఆ సంస్థ గుర్తుంచుకోవాలన్నారు. ఇకనైనా ఎంపీ ల్యాడ్స్ నిధులకు సంబంధించి నగదు కేటాయింపు, ఎంపీల ప్రతిపాదనలు, జిల్లా కలెక్టర్ల ఆమోదం, వివిధ శాఖల అధికారుల కార్యాచరణ, అమలు, పనుల పూర్తి వరకు దశలవారీగా వాస్తవాలను ఆ సంస్థ పరిగణనలోకి తీసుకుని, వాటిని ప్రజల ముందు ఉంచాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు.

# కొత్తగూడెం విమానాశ్రయ ప్రతిపాదనపై సానుకూలత

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 01 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు ప్రతిపాదనకు సంబంధించి నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించేందుకు కేంద్ర సాంకేతిక బృందం సెప్టెంబర్ 7న తెలంగాణలో పర్యటించనుంది. న్యూఢిల్లీలో మంగళవారం కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడితో సమావేశమైన అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ విషయాన్ని వెల్లడించారు. గతంలో పరిశీలించిన రెండు స్థలాలు సాంకేతిక కారణాలతో విమానాశ్రయ నిర్మాణానికి అనుకూలంగా లేవని తేలడంతో, తాజాగా నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తెలిపారు. ఈ స్థలాల్లోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులతోపాటు విమానాశ్రయ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సాధ్యాసాధ్యాలను కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలిస్తుందని చెప్పారు.

కేంద్ర సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన అనంతరం కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు అవసరమైన తదుపరి చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణలోని మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 2న కేంద్ర ప్రభుత్వంతో చర్చించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తండ్రి, దివంగత ఎర్రన్నాయుడు తన చిరకాల మిత్రుడని మంత్రి తుమ్మల గుర్తుచేసుకు న్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ప్రాధాన్యాన్ని, జిల్లా ప్రజలకు విమానాశ్రయం అవసరాన్ని కేంద్ర మంత్రికి వివరించినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి,

వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు' అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్,సెప్టెంబర్ 01 :** హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హై కోర్టులో ఊరట లభించింది. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసులో ఆయనపై సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆర్డర్‌ను డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి విచారణ నవంబర్ 3వ తేదీకి న్యాయస్థానం వాయిదా వేసింది. అప్పటి వరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ని మార్చాలనే సింగిల్ బెంచ్ ఆర్డర్‌ను తాత్కాలికంగా డివిజన్ బెంచ్ సస్పెండ్ చేసింది. తదుపరి ఆదేశాల వరకు లోతుకుంటా భూముల జోలికి వెళ్లవద్దని హై కోర్టు స్పష్టం చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ తరఫున హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు మాజీ సీజే జస్టిస్ రాజీవ్ శక్దర్ వాదనలు వినిపించారు. శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కేసుపై అప్పీల్‌కు హైడ్రా కమిషనర్ వెళ్లిన విషయం తెలిసిందే. ఇదే కేసులో రంగనాథ్‌ని తప్పించి మరో అధికారిని నియమించాలని సింగిల్ జడ్జి గతంలో తీర్పునిచ్చారు. ఈ క్రమంలోనే సింగిల్ జడ్జి తీర్పుని హైడ్రా కమిషనర్ రంగనాథ్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు.

# రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

- దుర్మార్గ చర్యగా అభివర్ణించిన మంత్రి జూపల్లి



**నాగర్ కర్నూల్,సెప్టెంబర్ 01 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయించడం కేంద్ర ప్రభుత్వ దుశ్చర్య అని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మత రాజకీయాలకు తెర లేపారని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి అవకాశాలు వచ్చిన సోనియాగాంధీ కుటుంబం తీసుకోలేదని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టినందుకు.. నిరసనగా ఈరోజు (మంగళవారం) నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద గంటసేపు రోడ్డుపై బైఠాయించి మంత్రి జూపల్లి కృష్ణారావు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర నిర్వహించి దేశ ప్రజలను చైతన్యం చేశారని మంత్రి జూపల్లి ప్రస్తావించారు. అలాంటి కుటుంబంపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయడం దుశ్చర్యగా భావిస్తున్నామని అన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. ఉత్తరప్రదేశ్‌లోని అల్ది హల్ద్వానిలోని ర్యాలీ వేదికను ఎక్కారని.. శుద్ధి చేసిన వారిపై కేసు నమోదు చేయకుండా.. ఆ విషయాన్ని ప్రశ్నించిన రాహుల్ గాంధీపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడమేంటని ప్రశ్నించారు. 'మోదీ హటావో దేశ్‌కి బచావో.. ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అని మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు.

# స్వదేశీ నినాదంతో ముందుకు సాగండి

(మొదటి పేజీ తరువాయి)

దూసుకుపోతోందని అన్నారు. భారత దేశ ప్రగతిని ఇలాగే కొనసాగించాల్సిన అవసరం ఉందని కూడా ప్రధాని చెప్పారు. ఆత్మనిర్భరత సాధించడం అవసరమని మరోసారి చెప్పారు. స్వదేశీ వస్తువులకు దేశ ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అనవసర విదేశీ పర్యటనలు, బంగారం కొనుగోళ్లు వద్దని అన్నారు. విదేశీ మారకనిల్వల పొదుపు కోసం భారత్‌లోనే వివాహాది శుభకార్యాలు జరుపుకోవాలని సూచరించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. దేశ ప్రజలకు అభినందనలు. 7.8? వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోందని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్య్రం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉందని మోదీ పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా- ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుందని ప్రధాని అన్నారు.

# భారత్‌కు మరిన్ని ఎస్-400 ట్రయంఫ్ క్షిపణి వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

గతేడాది ఆపరేషన్ సిందూర్‌లో అదరగొట్టింది. శత్రువుల వైపు నుంచి వచ్చిన ప్రమాదాలను విజయవంతంగా అడ్డుకోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసిందని భారత రక్షణ వర్గాలు తెలిపాయి. ఎస్-400 పనితీరుకు సంబంధించి పశ్చిమ వైమానిక కమాండ్ అధిపతి ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా గతంలో ఓ పోడ్‌కాస్ట్‌లో కీలక విషయాలు వెల్లడించారు. పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన నిఘా విమానాన్ని 314 కి.మీ. దూరంలో ఎస్-400 కూల్చివేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత దూరంలో భూమి నుంచి ప్రయోగించిన గగనతల రక్షణ క్షిపణి లక్ష్యాన్ని ఛేదించడం అత్యంత అరుదని నాడు రక్షణ రంగంలో చర్చ కూడా జరిగింది. ఎస్-400 అనేది ఒకే మిసైల్ కాదు. ఇందులో అత్యాధునిక రాడార్లు, కమాండ్ వ్యవస్థలు, వివిధ రకాల క్షిపణులు వంటి అనేక భాగాలుంటాయి. వీటిలోని కొన్ని క్షిపణులకు 400 కి.మీ. వరకు లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఉంటుంది. దీంతో శత్రు విమానాలు భారత గగనతలానికి చేరకముందే వాటిని గుర్తించి ఎదుర్కోగలవు. ఈ కారణంగానే భారత్ తన బహుళస్థాయి వైమానిక రక్షణ వ్యవస్థలో ఎస్-400కు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. 2018లో కుదిరిన తొలి ఒప్పందం ప్రకారం.. భారత్ మొత్తం 5 ఎస్-400 యూనిట్లను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఇందులో ఇప్పటివరకు 4 యూనిట్లు భారత్‌కు అందాయి. ఇంకో యూనిట్ నవంబర్ నాటికి అందే అవకాశముంది. తాజాగా మరో 5 యూనిట్ల కోసం భారత్ ఆసక్తి చూపుతోందని సమాచారం.

# యధావిధిగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్

(మొదటి పేజీ తరువాయి)

చేసిన పిటిషన్‌లో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడంతో పథకాల అమలును నిలిపివేస్తూ సింగిల్ జడ్జి మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ 2014 నుంచి అమలవుతున్న సంక్షేమ పథకాలపై పిటిషన్ దాఖలైందన్నారు. ఈ పథకాల అమలు.. పిటిషనర్‌పై ఎలాంటి ప్రభావం చూపడంలేదని, అతని హక్కులకూ భంగం వాటిల్లలేదని, అంతేకాకుండా పథకం లబ్దిదారు కూడా కాదన్నారు. ఇది ప్రజాప్రయోజన వ్యాజ్యం కాదని పేర్కొన్నారు. షాదీ ముబారక్ లాంటి పథకాన్ని సుప్రీంకోర్టు అనుమతించిందని, అలాంటిదే కల్యాణలక్ష్మి పథకమన్నారు. ఈ పిటిషన్ సింగిల్ జడ్జి వద్ద విచారణార్హం కాదని, ప్రభుత్వ విధాన నిర్ణయాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించే పరిధి ఈ డివిజన్ బెంచ్‌కు ఉందన్నారు. పథకం అమలుపై ఉన్న మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరారు. ఏజీ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. స్టేను ఎత్తివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

# ప్రశాంతంగా గణేశ్ ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంపై చర్చించినట్లు చెప్పారు. సామూహిక ఉత్సవాలు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గణెళశ్ మండపాల నిర్వహణ, శానిటేషన్, భద్రత, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటుపై చర్చించామన్నారు. భక్తులకు మొక్కల పంపిణీ చేయాలని, చేనేత కండువాలు వాడాలని భాగ్యనగర్ గణెళశ్ ఉత్సవ సమితిని కోరామన్నారు.

మట్టి వినాయకులను వాడి... పర్యావరణాన్ని కాపాడాలని మంత్రి పిలుపునిచ్చారు. బోనాల ఉత్సవాల సమయంలో మంచి వర్షాలు కురవాలని అన్ని ఆలయాల్లో పూజలు చేసినట్లు తెలిపారు. వినాయక మండపాల్లో ఎల్‌నినో కష్టాల నుంచి గ్టటెక్కించి.. మంచి వర్షాలు కురవాలని పూజలు చేయాలని భాగ్యనగర్ గణెళశ్ ఉత్సవ సమితికి ప్రభుత్వం నుంచి సూచించామన్నారు. కోర్టులను గౌరవిస్తూనే ఉత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజలే స్వచ్ఛందంగా ఉత్సవాలు జరుపుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.

# మత్స్యకారుల కుటుంబాలకు పింఛను పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

అనే మత్స్యకారునికి స్వయంగా సీఎం పింఛను సొమ్మును అందజేశారు. వారి కుటుంబాల యోగక్షేమాలు, సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే పథకాల పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. వేట సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను కూడా సీఎం అడిగి తెలుసుకున్నారు. సముద్రంలో మత్స్యకారులు గల్లంతవుతున్న ఘటనలపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల దాదాపు 20 రోజుల పాటు సముద్రంలో కనిపించకుండా పోయిన కోనసీమకు చెందిన మత్స్యకారులను సురక్షితంగా తిరిగి తీసుకురావడంలో కోస్ట్‌గార్డ్, నేవీ, కేంద్ర మెరైన్ విభాగాల సహకారం తీసుకున్న విషయాన్ని సీఎం వారికి వివరించారు. మత్స్యకారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరును సీఎం చంద్రబాబు వారిని అడిగి తెలుసుకున్నారు. మత్స్యకారుల సేవలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న రూ.20 వేల ఆర్థిక సాయం వేట నిషేధ సమయంలో తమను ఆదుకుంటోందని మత్స్యకారులు సీఎంకు తెలిపారు. ఈ సమయంలోనే తమతో పాటు పడవలోకి రావాలని ఓ మత్స్యకారుడు సీఎంను ఆహ్వానించారు. వారి ఆహ్వానం మేరకు మత్స్యకారులతో కలిసి బోటులో ప్రయాణిం చారు. సముద్రంలో వేటకు వెళ్లినప్పుడు రోజువారీ జీవితం ఎలా ఉంటుంది? ఎన్ని గంటలు సముద్రంలో ఉండాలి? ఆ సమయంలో భోజనం ఎలా చేస్తారు? వంటి విషయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు.

# కాంగ్రెస్ 33 నెలల అరాచక, అసమర్థ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి







**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 (పీపుల్స్ న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 33 నెలలు గడుస్తున్నా, ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు, 14 డిక్లరేషన్లను విస్మరించి ప్రజలను ఘోరంగా మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ధ్వజమెత్తింది. పార్టీ అధినేత కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, హరీష్ రావుల పిలుపు మేరకు కాంగ్రెస్ అసమర్థ పాలనను ఎండగడుతూ ఏడు రోజుల నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రెస్ మీట్ నిర్వహించారుఈ సందర్భంగా బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బిఆడబిడ్డలకు రూ. 660 కోట్లు బాకీ: మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ. 2,500 ఇస్తామని చెప్పి ములుగులోని 80 వేల మంది మహిళలకు రూ. 660 కోట్లు బాకీ పడ్డారు. తులం బంగారం హామీని నీరుగార్చారు. ఉచిత బస్సు పేరుతో వరంగల్, ములుగు, ఏటూరునాగారం, భద్రాచలం రూట్లలో బస్సులు తగ్గించి చార్జీలు పెంచి ప్రయాణికులను ఇబ్బంది పెడుతున్నారురైతాంగానికి పంగనామా: కేసీఆర్ హయాంలో రైతుబంధు సకాలంలో పడేది. కాంగ్రెస్ ఎకరాకు రూ. 15,000 ఇస్తామని ఎగ్గొట్టింది. రైతు భరోసా, రుణమాఫీ, కౌలు రైతులకు రూ. 12,000 హామీలు నెరవేర్చలేదు

అన్ని వడ్లకు బోనస్ అని చెప్పి సన్న వడ్లు 5 రకాల కే రూ. 500 బోనస్ అని చెప్పి రైతులకు తీరని ద్రోహం చేశారు

ఏజెన్సీ పోడు భూముల సమస్యలు: కేసీఆర్ పోడు భూములకు పట్టాలిచ్చి రైతులను రాజులను చేస్తే, కాంగ్రెస్ వచ్చాక తాడువాయి, ఏటూరునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం మండలాల్లో అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని, స్థానిక మంత్రి సీతక్క దీనిపై నోరు విప్పాలని డిమాండ్ చేశారుధ్వంసం: 24 గంటల నాణ్యమైన కరెంట్ పోయి మోటర్లు కాలిపోయే పరిస్థితి వచ్చింది. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అని షాకింగ్ బిల్లులు ఇస్తున్నారు. రూ. 5 లక్షల విద్యా భరోసా, అమ్మాయిలకు స్కూటీలు, 2 లక్షల ఉద్యోగాల హామీలన్నీ అబద్ధాలని తేలిపోయాయిములుగు స్థానిక సమస్యలపై నిర్లక్ష్యం: ములుగు ఏరియా ఆసుపత్రి, ఏటూరునాగారంలో డాక్టర్ల కొరత తీవ్రంగా ఉంది. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్, బస్ డిపో, కరకట్ట నిర్మాణం, దేవాదుల పంప్ హౌస్ ద్వారా చెరువులు నింపే ప్రక్రియను స్థానిక మంత్రి సీతక్క పూర్తిగా విస్మరించారుకాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలు, హైడ్రా విధ్వంసాలు, భూదందాలను తెలంగాణ సమాజం గమనిస్తోందని, రాబోయే రోజుల్లో కేటీఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని నాయకులు హెచ్చరించారుఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోరిక గోవింద నాయక్, తుమ్మ మల్లారెడ్డి,తాటి కృష్ణ, భూక్యా జంపన్న, మాజీ ఎంపీపీ వినయ్ కుమార్, మల్కా రమేష్, తాడూరి రఘు, డయ్యా అశోక్, రమేష్ రెడ్డి, లింగాల రమణారెడ్డి, నరసింహ నాయక్, చేన్న విజయ్, ఎండి ఖాజా పాషా,పాలెం శ్రీనివాస్, చిన్ని కృష్ణ, కోయిల మహేష్, బాడిశే నాగ రమేష్, చిట్టి మల్ల సమ్మయ్య, భూక్యా అమర్ సింగ్, ముడతన పెల్లి మోహన్, ముంజల బిక్షపతి, పోరిక విజయ్, బైక్ అని ఓదేలు, కోళ్ల వెంకన్న, కర్ర రవీందర్, వేణుగోపాల్, కుమ్మరి చంద్ర బాబు, జాడి బోజరావు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు

# బిఆర్ఎస్ సమరభేరి కార్యక్రమాలకు అనుమతి కోరుతూ ఎస్పీకి వినతిపత్రం అందించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 01 ( పీపుల్స్ న్యూస్)**

కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల దగా పాలనకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న సమరభేరి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి జిల్లా ఎస్పీ కి వినతిపత్రం అందించారు.రేపటి నుండి అనగా 02వ తేది నుండి 8వ తేదీ వరకు భూపాలపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాలు,గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 1000 రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలు 420 హామీల అమలులో వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమాలు శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అనుమతి,సహకారం అందించాలని ఎస్పీ ని కోరారు...

# భూ రీ-సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- 70 గ్రామాల్లో ప్రణాళికాబద్ధంగా సర్వే పనులను వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు









ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా భూ రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, అధికారులు బాధ్యతాయుతంగా నిర్దేశిత పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ బోర్డడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, తో కలిసి అన్ని జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో భూ రీ సర్వే, భూభారతి, తదితర రెవెన్యూ అంశాలపై ఐ డి ఓ సి సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భూ రీ సర్వే పనులను ప్రణాళికాబద్ధంగా వేగవంతం చేయాలని సూచించారు. గ్రామాల వారీగా కార్యాచరణ రూపొందించుకొని, దాని ప్రకారం పనులు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను పర్యవేక్షిస్తూ, కొలతలు, భూ వివరాల నమోదులో పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.రామచంద్రపురం గ్రామంలో రీ సర్వే ప్రక్రియను పూర్తి చేసి, రైతులకు శాశ్వత భూ హక్కులు కల్పించేందుకు రూపొందించిన పట్టా పాస్‌పుస్తకాల పంపిణీకి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. సంబంధిత రికార్డులు, రైతుల వివరాలను పక్కాగా పరిశీలించి పంపిణీకి సిద్ధం చేయాలన్నారు.భూభారతి, సాదా బైనామాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందిస్తూ, భూ సమస్యల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా చూడాలన్నారు. అధికారులు తమ పరిధిలో చేపట్టాల్సిన పనులకు స్పష్టమైన ప్రణాళికలు రూపొందించుకొని, నిర్దేశించిన గడువుల్లో లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి , డిప్యూటీ ట్రైనింగ్ కలెక్టర్ , అన్ని మండలాల తహసిల్దార్ లు, డిప్యూటీ తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల్లో తెలంగాణ ప్రగతికి బాటలు

- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**కూకట్ పల్లి: ప్రతినిధి శ్రవణ్ కుమార్ సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాలకు రూ.27 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు, 70 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, 16.32 లక్షల కొత్త రేషన్ కార్డుల జారీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు.పేదలకు ఉచిత సన్నబియ్యం పంపిణీ, విద్యార్థులకు అల్పాహారం, 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం వంటి చర్యలు చేపట్టామని తెలిపారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌తో 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.కేంద్రం తెలంగాణపై వివక్ష చూపకుండా నిధులు, ప్రాజెక్టులు, విభజన హామీలను అమలు చేస్తే రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజాదరణ పెరుగుతోందని, రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# నవజీవన్ నగర్‌లో నూతన డ్రైనేజీ లైన్ పనులు ప్రారంభం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చొరవతో సమస్యకు శాశ్వత పరిష్కారం

**బాలానగర్ సెప్టెంబర్ 01 ( పీపుల్స్ న్యూస్)**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ కాలనీ రోడ్ నంబర్ 3లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో నూతన 8 అంగుళాల డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభమయ్యాయి. డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ రోడ్ నంబర్ 3లో ఉన్న పాత డ్రైనేజీ పైప్‌లైన్ తరచూ మూసుకుపోవడంతో మురుగునీరు నిలిచిపోయి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సమస్యను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత జలమండలి అధికారులతో మాట్లాడి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా నూతన డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు 8 అంగుళాల నూతన డ్రైనేజీ పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి




పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను వేగంగా పూర్తి చేసి స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. నూతన డ్రైనేజీ లైన్ అందుబాటులోకి వస్తే తరచూ ఏర్పడుతున్న మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించి, కాలనీ ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని స్థానికులు తెలిపారు. సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంభమయ్యేలా కృషి చేసిన ఆవుల రవీందర్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, కాలనీ అధ్యక్షులు పి. రామ్మోహన్ రావు, స్థానికులు కారింగుల నాగరాజ్ గౌడ్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# హ్యాష్ ఆయిల్‌తో ఇద్దరు డ్రగ్ పెడ్లర్లు అరెస్ట్

- రూ.21.37 లక్షల విలువైన 1.710 లీటర్ల హ్యాష్ ఆయిల్ స్వాధీనం

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**




మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై కమిషనర్ టాస్క్‌ఫోర్స్, ఎస్ఆర్ నగర్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 1.710 లీటర్ల హ్యాష్ ఆయిల్‌తో ఇద్దరు డ్రగ్ పెడ్లర్లను అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసుకున్న హ్యాష్ ఆయిల్ విలువ రూ. 21,37,500గా పోలీసులు తెలిపారు.అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన పొద్దు మోహన్‌రావు (41), టీ. బిస్తుదాస్ (27) నిందితులుగా గుర్తించారు. వారి నుంచి హ్యాష్ ఆయిల్‌తో పాటు రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఒడిశాలోని కొరాపుట్ జిల్లా ప్రాంతం నుంచి హ్యాష్ ఆయిల్‌ను కొనుగోలు చేసిన నిందితులు హైదరాబాద్‌లో అధిక ధరకు విక్రయించేందుకు రైలులో నగరానికి చేరుకున్నారు. అనంతరం ఎస్ఆర్ నగర్ వాటర్ ట్యాంక్ లేన్‌కు చేరుకుని కొనుగోలుదారు కోసం వేచి ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల విక్రయాలు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రజలకు సూచించారు.

## నకిలీ డిజిటల్ చెల్లింపులతో ఏటీఎంల వద్ద మోసాలు

- ముగ్గురు నిందితుల అరెస్ట్.. బాల నేరస్థుడు అదుపులో
- రూ.12,500 నగదు, 4 సెల్‌ఫోన్లు, 2 ద్విచక్ర వాహనాలు స్వాధీనం



ఏటీఎంల వద్ద నగదు తీసుకునే ప్రజలను లక్ష్యంగా చేసుకుని నకిలీ డిజిటల్ చెల్లింపు యాప్‌లతో మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అంబర్‌పేట్ పోలీసులు అరెస్ట్ చేశారు. మరో బాల నేరస్థుడిని అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. శివం రోడ్‌లోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద నగదు తీసుకునే వారిని నిందితులు సంప్రదించి, ఫోన్ ద్వారా డబ్బులు పంపిస్తామని చెప్పి నగదు తీసుకునేవారు. అనంతరం డబ్బులు చెల్లించినట్లు నకిలీ చెల్లింపు ధ్రువీకరణ తెరను చూపించి, అసలు నగదు పంపకుండా అక్కడి నుంచి పరారయ్యేవారు. ఈ తరహా ఘటనలపై ఆగస్టు 19, 22, 24, 28 తేదీల్లో ఫిర్యాదులు నమోదయ్యాయి.నిందితులుగా లిమహ్మద్ సల్మాన్ ఖాన్ (19), రోషన్ కుమార్ (23), సయ్యద్ రవీష్ మెహది (23)లను గుర్తించారు. ఒక ఘటనలో బాధితుడి నుంచి రూ.5,000 మోసం చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.నిందితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు సెల్‌ఫోన్లు, రూ.12,500 నగదు స్వాధీన చేసుకున్నారు.కేసు దర్యాప్తును అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహ్మద్ సామియుజ్ జమా నిర్వహిస్తున్నారు. ఓయూ సిటీ ఏసీపీ జి. జగన్, అంబర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ టి. కిరణ్ కుమార్ పర్యవేక్షణలో నేర పరిశోధన బృందం దర్యాప్తు చేపట్టింది.మొబైల్ ఫోన్‌లో కనిపించే చెల్లింపు విజయవంతమైనట్లు చూపించే సందేశాలను మాత్రమే నమ్మవద్దని పోలీసులు సూచించారు. తమ బ్యాంకు ఖాతాలో నగదు జమైందని స్వయంగా నిర్ధారించుకున్న తర్వాతే అపరిచితులకు నగదు ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

## గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం

- వారాసిగూడా నుంచి సీతాఫలమండీ వరకు నిరసన ర్యాలీ
- ప్రజలకు 'బాకీ కార్డులు' పంపిణీ చేస్తాం: పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్: సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన వివిధ గ్యారెంటీలు, హామీలను అమలు చేయడంలో విఫలమైందని సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ విమర్శించారు. హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం 10 గంటలకు వారాసిగూడ చౌరస్తా నుంచి సీతాఫలమండీ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు పద్మారావు గౌడ్ వెల్లడించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు గ్యారెంటీ కార్డులు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల తరపున 'బాకీ కార్డులు' జారీ చేస్తామని పద్మారావు గౌడ్ అన్నారు. ప్రభుత్వం ప్రజలకు చెల్లించాల్సిన హామీలను గుర్తు చేస్తూ బీఆర్ఎస్ పార్టీ తరపున ఈ బాకీ కార్డులను ప్రజలకు అందజేస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుంటున్నప్పటికీ, ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని పద్మారావు గౌడ్ విమర్శించారు. హామీల అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు.నిరసన ర్యాలీని విజయవంతం చేసేందుకు సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో వారాసిగూడకు తరలిరావాలని పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

## హైదరాబాద్‌లో భారీగా స్టెరాయిడ్ ఇంజెక్షన్ల పట్టివేత.. ఇద్దరి అరెస్ట్



**హైదరాబాద్:** నగరంలోని చందానగర్‌లో భారీగా స్టెరాయిడ్ ఇంజెక్షన్లను ఆర్‌సీ పురం ఎస్ఓటి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు చందానగర్ పీజేఆర్ స్టేడియం వద్ద చేపట్టిన తనిఖీల్లో స్టెరాయిడ్ ఇంజెక్షన్లతో ఇద్దరు వ్యక్తులు పోలీసులకు చిక్కారు. వారి నుంచి రూ. లక్ష విలువ చేసే ఈ ఇంజెక్షన్లను స్వాధీనం చేసుకుని, నిందితులిద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చట్టవిరుద్ధంగా స్టెరాయిడ్లు విక్రయిస్తున్న వీరిని సరసాయి రామ్, కుంచాల రవీంద్రలుగా గుర్తించారు. నిందితుల దగ్గర మెఫెంటెరమైన్ సల్ఫేట్ ఇంజెక్షన్లు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఇద్దరి మధ్య లావాదేవీలు అన్నీ ఆన్‌లైన్ పేమెంట్స్ ద్వారానే జరిగినట్లు వెల్లడించారు. అయితే ఈ విక్రయాల్లో వినియోగదారులుగా ఉన్న దీపక్, సాయి ప్రసాద్, షకీల్, కిషోర్, నితీష్ అనే మరో ఐదుగురు పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది.

## వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న కాంగ్రెస్ పాలన హామీల అమలులో ఘోర వైఫల్యం

- ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఇక ప్రజా పోరాటమే బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు





ములుగు మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై ప్రజల్లోకి వెళ్లి వాస్తవాలను వివరిస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి వెయ్యి రోజులు..అవుతుంది హామీలు ఎక్కడ పోయినాయి ? కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు అధికారాన్ని అప్పగించారని, కానీ వెయ్యి రోజుల పాలన పూర్తయినా అనేక కీలక హామీలు అమలుకు నోచుకోలేదని లక్ష్మణ్ బాబు విమర్శించారు.రైతులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పేదలు, గిరిజనులు ప్రతి వర్గానికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో వైఫల్యం కనిపిస్తోందని అన్నారు."ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు వెయిటింగ్ పీరియడ్ ఇక ముగిసింది. ఇక ప్రజలు సమాధానం కోరే సమయం వచ్చింది" అని ఆయన స్పష్టం చేశారు.

సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమంకాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు ములుగు జిల్లాలో వరుస కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సెప్టెంబర్ 2:- ములుగులో భారీ నిరసన ర్యాలీ.

సెప్టెంబర్ 3:- రైతుల సమస్యలపై గోవిందరావుపేటలో ప్రత్యేక కార్యక్రమం. రైతుబంధు, రైతుబీమా, ఎరువుల కొరత, యూరియా సరఫరా, వ్యవసాయ రంగంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

సెప్టెంబర్ 4:- ఎటూరునాగారంలో మహిళలు, దివ్యాంగులు, వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలపై వంటావార్పు, బహిరంగ ర్యాలీ. పెన్షన్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ తదితర హామీల అమలుపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు.

సెప్టెంబర్ 5:- విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలపై ర్యాలీ. జాబ్ క్యాలెండర్, ఉద్యోగాల భర్తీ, యువతకు ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తామని చెప్పారు.

సెప్టెంబర్ 6:- వెంకటాపూర్ మండల కేంద్రంలో పంచాయతీరాజ్, స్థానిక సంస్థలకు సంబంధించిన సమస్యలపై కార్యక్రమం. గ్రామాల్లో పారిశుధ్యం, అభివృద్ధి పనులు, నిధుల కొరత వంటి అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

సెప్టెంబర్ 7:- ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

సెప్టెంబర్ 8:- డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించి, సామాజిక న్యాయం, పేదలు, గిరిజనులు, దళితులు, బలహీన వర్గాల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని తెలిపారు.

### రైతు సంక్షోభానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

తెలంగాణ రైతాంగానికి గతంలో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల విద్యుత్ వంటి పథకాల ద్వారా భరోసా కల్పించామని లక్ష్మణ్ బాబు అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం వ్యవసాయ రంగంపై తగిన శ్రద్ధ చూపకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, పంటలకు పెట్టుబడి భారంగా మారిందని, వర్షాలు ఇతర కారణాలతో పంట నష్టపోయిన రైతులకు తగిన పరిహారం అందడం లేదని ఆరోపించారు .ప్రత్యేకంగా ములుగు జిల్లా మండలంలో వ్యవసాయ పరిస్థితులపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.గిరిజనుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలిములుగు జిల్లా గిరిజన ప్రాంతం అని, ఆదివాసీ కోయలు, లంబాడీలు, ఎరుకలతో పాటు ఇతర ఎస్సి సామాజిక వర్గాలకు చెందిన పేదల సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని లక్ష్మణ్ బాబు అన్నారు.

గిరిజనులకు ఇళ్లు, రోడ్లు, తాగునీరు, సాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాలు అందించడంలో ప్రభుత్వం వెనుకబడిందని విమర్శించారు."గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంది. హామీలు ఇవ్వడం కాదు.. వాటిని అమలు చేసి చూపించాలి" అని అన్నారు. కేసీఆర్‌పై విమర్శించే ముందు ములుగుకు ఏం చేశారో చెప్పాలని అన్నారు .ములుగు జిల్లాను ఏర్పాటు చేయడం, ఎటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, మల్లంపల్లి మండలం ఏర్పాటు, వైద్య సదుపాయాల విస్తరణ వంటి అంశాలను ప్రస్తావిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ములుగు అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని లక్ష్మణ్ బాబు అన్నారు.

కేసీఆర్ను విమర్శించే ముందు ప్రస్తుత ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని ప్రజల ముందు ఉంచాలని సవాల్ చేశారు."మాటలతో రాజకీయాలు చేయడం సులభం. కానీ ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి చేసి చూపించడం ముఖ్యం" అని అన్నారు.ప్రతిపక్షాలో ఉన్నప్పుడు ఉపన్యాసాలు ఇచ్చిన సీతక్క గారు రామప్ప లక్నవరం అనుసంధానం ఏమైందని ప్రశ్నించరు రామప్ప నుంచి లక్నవరం వరకు నీటి అనుసంధానం వంటి కీలక ప్రాజెక్టులు ఎక్కడ ఆగిపోయాయో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలో సాగునీటి సామర్థ్యాన్ని పెంచే ప్రాజెక్టులు పూర్తయితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, కానీ ప్రభుత్వం వాటిపై తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.

### పామాయిల్ ఫ్యాక్టరీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి డిమాండ్ చేశారు.

ములుగు ప్రాంతంలో వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.పామాయిల్ ఫ్యాక్టరీ విషయంలో రైతుల భూములకు సంబంధించిన సమస్యలు, పరిశ్రమ ఏర్పాటు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించాలని డిమాండ్ చేశారు.గతంలో కమలాపురం పరిశ్రమపైన మాట్లాడిన సీతక్క అదే స్థానంలో కొత్తపరిశ్రమ ఏర్పాటుకు ప్రయత్నాలు ఎందుకు చేయటంలేదు.సీతక్క ప్రయత్నా0 ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేవని అన్నారు. వెంకటాపూర్, కేశవాపూర్ నరసాపూర్ ప్రాంతాల రైతులకు సాగునీరు ఎక్కడ అని ప్రశ్నించారు ?వెంకటాపూర్ మండలంలోని రైతులకు సాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని లక్ష్మణ్ బాబు డిమాండ్ చేశారు. నీటి వనరులు ఉన్నప్పటికీ వాటిని సమర్థవంతంగా వినియోగించుకోలేకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

### రోడ్లు, పారిశుధ్యం, గ్రామీణ అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యం

గిరిజన ప్రాంతాల్లో రహదారుల పరిస్థితి దారుణంగా ఉందని, అనేక గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.గ్రామపంచాయతీలకు నిధులు విడుదల కాకపోవడంతో పారిశుధ్యం, డ్రైనేజీ, అంతర్గత రహదారులు, ఇతర అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని ఆరోపించారు."ప్రజాపాలన అని చెప్పుకోవడం మాత్రమే కాదు.. ప్రజల గ్రామాల్లో మార్పు కనిపించాలి. గ్రామాల్లో అభివృద్ధి కనిపించకపోతే ప్రజాపాలన నినాదం కేవలం ప్రచారంగా మిగిలిపోతుంది" అని అన్నారు.

### ఇది రాజకీయ లబ్ధి కోసం కాదు.. ప్రజల కోసం పోరాటం

బీఆర్ఎస్ చేపడుతున్న కార్యక్రమాలు కేవలం రాజకీయ ప్రయోజనం కోసం కాదని లక్ష్మణ్ బాబు స్పష్టం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజల తరఫున ప్రశ్నిస్తున్నామని అన్నారు."మంత్రి సీతక్క ములుగు జిల్లా ప్రజల ప్రజాప్రతినిధిగా, మంత్రిగా ఉన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ఆమెపై ఉంది. ఇప్పటివరకు కోరాం. ఇక నుంచి ప్రజల తరపున నిలదీస్తాం" అని హెచ్చరించారు.

### మోసపూరిత హామీలపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం

వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రతి గ్రామంలో ప్రజలతో చర్చలు నిర్వహించి, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ప్రస్తుతం వాటి అమలు పరిస్థితిని ప్రజలకు వివరిస్తామని తెలిపారు."ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు. రైతు, మహిళ, యువత, విద్యార్థి, వృద్ధుడు, దివ్యాంగుడు, గిరిజనుడు ప్రతి వర్గం గొంతుకగా బీఆర్ఎస్ నిలబడుతుంది" అని లక్ష్మణ్ బాబు స్పష్టం చేశారు.

## పాఠశాల విద్యార్థుల్లో అప్రమత్తతపై అవగాహన కల్పించిన ఎన్టీపీసీ రామగుండం






**రామగుండం, సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్):**
సమాజంలో అవినీతి రహిత వాతావరణాన్ని పెంపొందించడం, పారదర్శకతను పెంచడమే లక్ష్యంగా ఎన్టీపీసీ రామగుండం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. మూడు నెలల పాటు కొనసాగే విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా, ఎన్టీపీసీ విజిలెన్స్ మరియు సీఎస్ఆర్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఎంప్లాయీ డెవలప్‌మెంట్ సెంటర్ (ఈడీసీ)లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల కోసం ఈ సదస్సును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏజీఎం (విజిలెన్స్) రాజిత్ కుమార్ గుండా మాట్లాడుతూ.. నిత్యజీవితంలో అప్రమత్తత వహించడం, మోసాలను నివారించడం అత్యంత ఆవశ్యకమని పేర్కొన్నారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) పోర్టల్ ద్వారా ఫిర్యాదులను ఏ విధంగా నమోదు చేయాలో ఆయన వివరించారు. విద్యార్థి దశ నుంచే నిజాయితీ, నైతిక విలువలను అలవర్చుకోవడం ద్వారా పారదర్శకమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల తో నైతిక విలువలు, బాధ్యతాయుత పౌరసత్వాన్ని పునరుద్ఘాటించేలా "సమగ్రత ప్రతిజ్ఞ" (ఇంటెగ్రిటీ ప్లెడ్జ్) చేయించారు.ఈ సదస్సులో సుమారు 120 మంది విద్యార్థులు, 10 మంది ఉపాధ్యాయులు, 20 మంది తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో డీజీఎం (హెచ్ఆర్) ప్రవీణ్ కె. చౌదరి, డీజీఎం (హెచ్ఆర్) రమ్య జయరాజ్, సీఎస్ఆర్ విభాగ ప్రతినిధులు మరియు ఎన్టీపీసీ అధికారులు పాల్గొన్నారు. సమాజంలో నిజాయితీ, పారదర్శకతను పెంపొందించేందుకు ఎన్టీపీసీ నిరంతరం కృషి చేస్తోందని పలువురు ప్రశంసించారు.

# గాయత్రీనగర్‌లో "వన్ డే -- వన్ వార్డ్" కార్యక్రమం

- సమస్యలపై కమిషనర్‌కు ఆర్‌డబ్ల్యూఏల ఫిర్యాదులు..
- కైత్లాపూర్ ఎక్స్‌రోడ్డుపై ట్రాఫిక్ కష్టాలపై ప్రత్యేక దృష్టి








**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని గాయత్రీనగర్ వార్డులో "వన్ డే -- వన్ వార్డ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జవీజ కమిషనర్‌తో పాటు ఉన్నతాధికారులు వార్డులో క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానికులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.కార్యక్రమంలో పార్వతీనగర్, శ్రీ వివేకానందనగర్, తులసీనగర్, లక్ష్మీనగర్, జ్యోతీనగర్, పద్మావతీనగర్, జేపీ నగర్, మీరాజ్ నగర్, అజీజ్ నగర్ రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు పాల్గొని తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

**మౌలిక వసతులపై ఆర్‌డబ్ల్యూఏల ఆందోళన**
పద్మావతీనగర్‌లో HMWSSB పనులు పూర్తయిన వెంటనే ఎణజజ రోడ్డు పనులు చేపట్టాలని, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, సున్నం చెరువు వద్ద పెండింగ్‌లో ఉన్న గోడ పనులను పూర్తి చేయడంతో పాటు చెరువు కట్ట వెంబడి రిటైనింగ్ వాల్ నిర్మించాలని కోరారు.జ్యోతీనగర్‌లో మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కొత్త సీవరేజ్ లైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.నాలా పనుల్లో కరీమ్ మార్బుల్ స్టోన్ షాప్ నుంచి అల్లాపూర్ కల్వర్టు వరకు పెండింగ్‌లో ఉన్న 150 మి.మీ. పక్కా నాలా పనులను పూర్తి చేయాలని కోరారు.లక్ష్మీనగర్ కాలనీలో మురుగు నీటి సామర్థ్యాన్ని పెంచేందుకు 300 మి.మీ. వ్యాసం కలిగిన UGD పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని, తరచూ జరుగుతున్న మురుగు పొంగిపొర్లే సమస్యకు అడ్డుకట్ట వేయాలని కోరారు.తులసీనగర్‌లో సి-బ్లాక్‌లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను సరిచేయడంతో పాటు ప్రజలకు ప్రమాదం లేకుండా వైర్ల ఎత్తును పెంచాలని విజ్ఞప్తి చేశారు.జనప్రియనగర్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, క్రమం తప్పకుండా రోడ్లను శుభ్రం చేయడం, దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహించాలని కోరారు.
శ్రీ వివేకానందనగర్‌లో విద్యుత్ మీటర్ల కేటాయింపు, పనిచేయని వీధిదీపాల మరమ్మతులు చేపట్టాలని కోరారు.గాయత్రీనగర్‌లో ఇండోర్ స్టేడియం ఒకవైపు గోడ నిర్మాణం, సెంట్రల్ పార్క్‌లోని మెట్ల తొలగింపు, నార్త్ గాయత్రీనగర్ నుంచి సౌత్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం రోడ్డు వరకు పశ్చిమ వైపున సుమారు 450 మీటర్ల మేర 30 అడుగుల రోడ్డు కనెక్టివిటీ కల్పించాలని ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధులు కోరారు.

**కైత్లాపూర్ ఎక్స్‌రోడ్డుపై ట్రాఫిక్ సమస్య**
కార్యక్రమంలో కైత్లాపూర్ ఎక్స్‌రోడ్డులో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, వాహనాల రాకపోకలకు ఎదురవుతున్న ఇబ్బందులు కూడా ప్రధానంగా చర్చకు వచ్చాయి. ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరారు.అదేవిధంగా పలు ప్రాంతాల్లో ఖ+ణ పైప్‌లైన్ల సామర్థ్యాన్ని పెంచడం, తాగునీటి సరఫరా మెరుగుపరచడం, విద్యుత్ మీటర్ల కనెక్షన్లు కల్పించడం, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, వీధిదీపాలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఏలు కోరాయి.

**అధికారులకు కమిషనర్ ఆదేశాలు**
స్థానికులు, ఆర్‌డబ్ల్యూఏ ప్రతినిధులతో కమిషనర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత జవీజ అధికా రులతో సమస్యలపై సమీక్షించారు. ప్రజలు ప్రస్తావించిన అంశాలను పరిశీలించి ప్రాధాన్యతా క్రమంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ప్రజల వద్దకే పౌర పాలనను తీసుకెళ్లడం, వార్డు స్థాయిలో నెలకొన్న సమస్యలను నేరుగా తెలుసుకోవడం, సంబంధిత శాఖల సమన్వయంతో నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కార చర్యలు చేపట్టడం "వన్ డే -- వన్ వార్డ్" కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు.

# బైక్ దొంగతనాల ముఠా గుట్టురట్టు

## నిందితుడి అరెస్ట్.. 14 ద్విచక్ర వాహనాలు స్వాధీనం





**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని బేగంపేట్ పోలీసులు అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి 14 చోరీకి గురైన ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల దర్యాప్తులో బేగంపేట్, మియాపూర్, వరంగల్, మంచిర్యాల తదితర ప్రాంతాల్లో చోరీకి గురైన వాహనాలను గుర్తించారు. హైదరాబాద్‌లో ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని ఇతర ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.చోరీకి గురైన వాహనాల వివరాలను సేకరించి వాటి యజమానులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోంది. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, ఈ చోరీల వెనుక మరెవరైనా ఉన్నారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.
14 వాహనాలు ఒకేసారి స్వాధీనం కావడంతో బేగంపేట్ పోలీసుల దర్యాప్తులో కీలక పురోగతి సాధించినట్లయింది.

# మైనారిటీ మహిళల ఆర్థిక బలోపేతమే లక్ష్యం

- ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజనతో స్వయం ఉపాధికి చేయూత
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

















**మేడ్చల్-మల్కాజిగిరి, సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
మైనారిటీ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం కావడానికి ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం ఎంతగానో దోహదపడుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు.మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 225 మంది మైనారిటీ మహిళలకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం ఉపాధి, చిన్న వ్యాపారాల ద్వారా మహిళలను ఆర్థికంగా స్వతంత్రులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఉర్దూ కాశీ ముస్లిం వర్గానికి చెందిన 57 మంది లబ్ధిదారులకు రూ.60 వేల విలువైన జనరేటర్లు, టూల్‌కిట్లు అందజేశారు. మైనారిటీల జీవనోపాధి కోసం వివిధ పథకాల ద్వారా మొపెడ్లు, మహిళలకు కుట్టు మిషన్లు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. విదేశీ ఉన్నత విద్య కోసం మైనారిటీ విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు.ప్రభుత్వం ఆరు గ్యారంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందని, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, స్మార్ట్ రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని శ్రీధర్‌బాబు తెలిపారు.ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళలకు ఆర్థిక చేయూత అందించడం గర్వంగా ఉందన్నారు. అనంతరం లబ్ధి దారులకు చెక్కులు, జనరేటర్లు, టూల్‌కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే అరి కెపూడి గాంధీ, జిల్లా కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మోసం, నమ్మకద్రోహం కేసులో నిందితురాలికి మూడేళ్ల జైలు

## - మారేడ్‌పల్లి పోలీసుల సమర్థ దర్యాప్తుతో కోర్టులో శిక్ష



**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
మోసం, నమ్మకద్రోహం కేసులో నిందితురాలికి న్యాయస్థానం మూడేళ్ల జైలు శిక్ష విధించింది. మారేడ్‌పల్లి పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు చేసి కేసును కోర్టులో నిరూపించడంతో ఈ తీర్పు వెలువడింది.కేసు విచారణ అనంతరం సికింద్రాబాద్‌లోని 19వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు నిందితురాలు ఎం. గ్రేస్ లావణ్యను దోషిగా నిర్ధారించింది. సెప్టెంబర్ 1, 2026న నిందితురాలికి మూడేళ్ల జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది.మారేడ్‌పల్లి పోలీసులు చేపట్టిన సమర్థవంతమైన దర్యాప్తు, సాక్ష్యాల సేకరణతో కేసు విచారణలో కీలక ఆధారాలను కోర్టు ముందు సమర్పించినట్లు పోలీసులు తెలిపారు.

**నేరస్తులకు శిక్ష.. ప్రజలకు భరోసా!**
నేరాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటూ, బాధితులకు న్యాయం జరిగేలా పోలీసులు కృషి చేస్తున్నారని మల్కాజిగిరి పోలీసులు తెలిపారు.

# బాలికపై లైంగిక వేధింపులు.. నిందితుడికి ఐదేళ్ల జైలు

## కుషాయిగూడ పోలీసుల సమర్థ దర్యాప్తుతో POCSO కేసులో తీర్పు



**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన కేసులో నిందితుడికి న్యాయస్థానం ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించింది. కుషాయిగూడ పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు చేసి, పక్కా ఆధారాలను న్యాయస్థానంలో సమర్పించడంతో నిందితుడికి శిక్ష పడింది.కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన POCSO కేసులో నిందితుడు కేదార్‌నాథ్ మహాపాత్రను న్యాయస్థానం దోషిగా నిర్ధారించింది. కేసు విచారణ అనంతరం సెప్టెంబర్ 1, 2026న నేరేడ్‌మెట్‌లోని ఫాస్ట్‌ట్రాక్ స్పెషల్ కోర్టు నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. కుషాయిగూడ పోలీసులు కేసు దర్యాప్తును సమర్థవంతంగా నిర్వహించి, నిందితుడిపై అభియోగాలను నిరూపించేందుకు అవసరమైన ఆధారాలను కోర్టుకు సమర్పించినట్లు పోలీసులు తెలిపారు.

**నేరస్తులకు శిక్ష.. బాలికలకు రక్షణ!**
బాలికలు, మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని మల్కాజిగిరి పోలీసులు స్పష్టం చేశారు. సమర్థవంతమైన దర్యాప్తు ద్వారా నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.

# అక్రమ అరెస్టులను ఖండించాలి: పీకే వెంకన్న



**చిట్యాలసెప్టెంబర్1 :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని బిజెపి చిట్యాల మండల శాఖ అధ్యక్షులు పీకే వెంకన్న అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా కేంద్రంలోని బిజెపి అధ్యక్షులు వర్షిత్ రెడ్డి నివాసంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసి ఇంటిని ధ్వంసం చేసి వారి కుటుంబ సభ్యులపై భౌతిక దాడికి పాల్పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ రోజున బిజెపి కార్యకర్తలు నల్గొండకు వెళుతున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల తోటి ముందస్తు అరెస్టు చేయించడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది పోయి, పరామర్శించడానికి వెళ్తున్న మమ్మల్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే అని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుండాల నరేష్ గౌడ్,చికిలంమెట్ల అశోక్, కూరెళ్ళ శ్రీను, గంజి గోవర్ధన్ , వైరాల రాహుల్, పిల్లి రవి, పాల శివకుమార్, నీల భాను తదితరులు పాల్గొన్నారు.

# అష్టాదశ శక్తిపీఠంలో ఘనంగా కుంకుమ పూజ.

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు.. పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు.**





**దౌల్తాబాద్ సెప్టెంబర్ 1**
సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో కొండపాక మండల కేంద్రంలోని అష్టాదశ శక్తిపీఠం ఆలయంలో కుంకుమ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమార్చన సమర్పించారు. మహిళలు మంగళహారతులు ఇచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తులకు ఆధ్యాత్మికత, సంప్రదాయాలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షురాలు పబ్బ మాధవి, దౌల్తాబాద్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బా అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ప్రతినిధులు, సంఘం నాయకులు, మహిళలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధే లక్ష్యం

## - ఎంపీ రఘునందన్ రావు







**దౌల్తాబాద్ సెప్టెంబర్ 1**
దౌల్తాబాద్ మండల పరిధిలోని మహమ్మద్‌షాపూర్, కోనాపూర్, ముబారాస్‌పూర్ గ్రామాల్లో ఉపాధిహామీ పథకం నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో సుమారు రూ.50 లక్షల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు స్థానికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామాల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. మహమ్మద్‌షాపూర్, కోనాపూర్, ముబారాస్‌పూర్ గ్రామాల్లో మంజూరైన నిధులతో చేపట్టే పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. అభివృద్ధి పనుల విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. గ్రామాల అభివృద్ధికి అందుబాటులో ఉన్న ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు గంధం ముత్యాలు, అందె రుక్మిణీ రాజిరెడ్డి, కానుగుల విజయస్వామి, మండల అధ్యక్షుడు దేవుడి లావణ్య నర్సింహారెడ్డి,సీనియర్ నాయకులు భూపాల్‌రెడ్డి, రామస్వామిగౌడ్,కిషన్, ముత్యాల శ్రీనివాస్, తిప్పగౌని సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి,బొట్కా లక్ష్మణ్, ఆది మహేష్, కుర్మ గణేష్, తుమ్మల గణేష్,రమేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, బీజేపీ నాయకులు,ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సనత్‌నగర్ MRPS నూతన కమిటీ ఏర్పాటు

**అధ్యక్షుడిగా అలవాల దివ్యకాంత్ మాదిగ నియామకం**





**సనత్‌నగర్ : సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సనత్‌నగర్ నియోజకవర్గం MSP ఇన్‌చార్జి ఇటుక శ్రీకిషన్ మాదిగ ఆధ్వర్యంలో సనత్‌నగర్ డివిజన్ MRPS నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సనత్‌నగర్ వీ౩ూా నూతన కమిటీని ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా అలవాల దివ్యకాంత్ మాదిగ (B.Tech)ను నియమించారు.నియోజకవర్గ కో-ఇన్‌చార్జి మంగళారం ప్రసాద్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. భవిష్యత్‌లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే పోరాటాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత, విద్యార్థులు నాయకత్వ బాధ్యతలు స్వీకరించి జాతి అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో MRPS సీనియర్ నాయకులు పొలిమేర సంతోష్ మాదిగ, వెంకటేష్ మాదిగ, దప్పు రమేష్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, వేణు మాదిగ, అశోక్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి

**●నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: కమిషనర్ బి. సుమతి**









**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
రానున్న గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, భద్రతాయుతంగా నిర్వహించేందుకు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ బి. సుమతి, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులు, పోలీసు అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.కమిషనర్ బి. సుమతి మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. ఉత్సవాల పేరుతో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. పోలీసుల సూచనలు, నిబంధనలను నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు ప్రతి అంశంలో నిర్వాహకులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని కమిషనర్ సూచించారు. ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిమజ్జన మార్గాలు, ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు.నిర్వాహకులు పోలీసు శాఖతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని, అనుమతులు లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. డీజేలు, శబ్ద కాలుష్యం, ఊరేగింపుల మార్గాలు, సమయపాలన తదితర అంశాల్లో ప్రభుత్వం, పోలీసు శాఖ నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా పాటించాలని తెలిపారు.హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ మాట్లాడుతూ నిమజ్జన ప్రాంతాల్లో ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లపై సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గణేష్ ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# జీవో 97 రద్దు చేయాలి: పాలిటెక్నిక్ విద్యార్థుల రౌండ్ టేబుల్ సమావేశం



**SBTET ఆస్తిత్వం - నేటి సవాళ్లు - పరిష్కారం అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం**

**తేదీ :- 01-09-2026, స్థలం :- సోమాజిగూడ ప్రెస్ క్లబ్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొనివచ్చిన జి.వో. నెంబర్ 97కు వ్యతిరేకంగా పాలిటెక్నిక్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పోరుబాట పట్టారు. ప్రభుత్వం విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించడం కోసం పాలిటెక్నిక్ విద్యను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. విద్యార్థులకు ఉన్న సందేహాలను నివృతం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది. దీనిపై విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉంది. కావున పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థులు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుంది.

డిమాండ్స్ :-
1. జి.వో. నెం 97ను వెంటనే రద్దు చెయ్యాలి. పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయవద్దు.
2. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల భవనాలను, హాస్టళ్లను పునరిద్దరించాలి, మౌలిక వసతుల కల్పించాలి.
3. పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలి.

ఎరవెల్లి జగన్ (JNTUH)
సభాధ్యక్షులు, తెలంగాణ పాలిటెక్నిక్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ 9491110576

| | |
|---|---|
| గోపు జనార్దన్,<br>SU కన్వీనర్ 9603972251 | ఆజాద్<br>OU కో ఆర్డినేటర్-9154705076 |
| కామగోని శ్రావణ్<br>KU కో కన్వీనర్ 9640154590 | అఖిల సోను రెడ్డి<br>JNAFU |

ప్రదీప్ MGU






**హైదరాబాద్, సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
పాలిటెక్నిక్ విద్యార్థుల డిమాండ్ల సాధనకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కోదండరాం హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీలో తనకు వచ్చిన అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోనని స్పష్టం చేశారు. జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పాలిటెక్నిక్ స్టూడెంట్ జేఏసీ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి తెలంగాణ పాలిటెక్నిక్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఎరవెల్లి జగన్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కోదండరాం, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, నేత గెల్లు శ్రీనివాస్ యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, విద్యార్థి నాయకులు ఎరవెల్లి జగన్, కన్వీనర్ గోపు జనార్ధన్, కో-ఆర్డినేటర్ ఆజాద్, కో-కన్వీనర్ సుధీర్‌తో పాటు పాలిటెక్నిక్ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థలో విద్యతో పాటు నైపుణ్యం కూడా అంతర్భాగంగా ఉందని కోదండరాం పేర్కొన్నారు. జీవో 97పై విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు చేసిన సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల డిమాండ్ల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

**జీవో 97పై ప్రభుత్వం వెనక్కి తగ్గాలి: ఆర్. కృష్ణయ్య**
శక్తి స్కీమ్ విషయంలో ప్రభుత్వం పట్టింపులకు పోతే కాంగ్రెస్ ప్రభుత్వానికే పరువు పోతుందని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య అన్నారు. నైపుణ్యం లేని వారికి స్కిల్ నేర్పించాల్సిన అవసరం ఉందని, అయితే డిప్లొమా విద్యార్థులకు ఇప్పటికే నైపుణ్యం ఉందని తెలిపారు. పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రతి ఏడాది సాధిస్తున్న క్యాంపస్ ఉద్యోగాలే ఇందుకు నిదర్శనమన్నారు.జీవో 97పై ప్రభుత్వం వెనక్కి తగ్గితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అన్నారు. మొండిగా వ్యవహరిస్తే పూర్తి స్థాయిలో ఉద్యమాన్ని చేపడతామని ఆర్. కృష్ణయ్య హెచ్చరించారు.

**సాంకేతిక విద్యను నిర్వీర్యం చేయొద్దు: వినోద్ కుమార్**
విద్యాశాఖ పరిధిలో ఉన్న ౹ాదీజును కార్మిక శాఖలోకి కలపడం సరికాదని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. తాము స్కిల్ యూనివర్సిటీకి వ్యతిరేకం కాదని, అయితే నైపుణ్య అభివృద్ధికి, సాంకేతిక విద్యకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు.ఎంతో గొప్ప చరిత్ర, ట్రాక్ రికార్డు కలిగిన పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నాశనం చేసేందుకే జీవో 97ను తీసుకువచ్చారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇకనైనా పునరాలోచించి శక్తి స్కీమ్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే న్యాయపరంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

**పాలిటెక్నిక్ భూములపై ఆందోళన**
పాలిటెక్నిక్ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే జీవో 97ను తీసుకువచ్చి ఉండవచ్చని ఓయూ జేఏసీ, టీఎస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మందాల భాస్కర్, దీ౼ా౦ నేత గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించి జీవో 97 రద్దుకు సహకరించాలని ఎమ్మెల్సీ కోదండరాంను కోరారు.ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ జేఏసీ సెక్రటరీ జనరల్ శ్రవణ్ గౌడ్, శ్రీరామ్, ఞాఖీ రాష్ట్ర అధ్యక్షుడు వివేక్ పటేల్,౹ాణాఖ కన్వీనర్ స్వాతి, రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు, USFI eT<óŠT, SFI అశోక్ రెడ్డి, జీచీుఖ౦ ౹ాఖీ రాహుల్ నాయక్, AIDSO yîÕXæ*, JNGPT, మసాబ్ ట్యాంక్ ౼ు కాలేజ్, పఠాన్‌చెరు, సికింద్రాబాద్, దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన విద్యార్థులు ప్రణీత, విశాల్, అభిరామ్, ఇర్ఫాన్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన టోలిచౌకి ఎస్ఐ

**- కేసు నమోదు చేయకుండా, పాస్‌పోర్ట్ జప్తు చేయకుండా ఉంటానంటూ లంచం డిమాండ్**

**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
కేసు నమోదు చేయకుండా, కుటుంబ సభ్యుల మధ్య వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించడంతో పాటు పాస్‌పోర్ట్‌ను జప్తు చేయకుండా ఉండేందుకు రూ.10 వేల లంచం డిమాండ్ చేసిన టోలిచౌకి పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ గోల్కొండ జోన్ పరిధిలోని టోలిచౌకి పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఆర్. పాండు నాయక్ ఫిర్యాదుదారుడి నుంచి రూ.10 వేల లంచం డిమాండ్ చేశారు. ఫిర్యాదుదారుడి తల్లి చేసిన ఫిర్యాదుపై కేసు నమోదు చేయకుండా, కుటుంబ సభ్యుల మధ్య విషయాన్ని సామరస్యంగా పరిష్కరించడంతో పాటు పాస్‌పోర్ట్‌ను జప్తు చేయకుండా ఉండేందుకు ఈ మొత్తాన్ని డిమాండ్ చేసినట్లు ఏసీబీ పేర్కొంది.ఈ క్రమంలో సెప్టెంబర్ 1న లంచం తీసుకుంటుండగా ఏసీబీ సిటీ రేంజ్--1 యూనిట్ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎస్ఐ సూచన మేరకు ఆయన ఆధీనంలో



ఉన్న రూ.10 వేల లంచం సొమ్మును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.విధులను అక్రమంగా, నిజాయితీకి విరుద్ధంగా నిర్వహించి అక్రమ ప్రయో జనం పొందేందుకు ప్రయత్నించినట్లు ఏసీబీ అధికారులు తెలిపా రు. నిందితుడిని అరెస్టు చేసి నాంపల్లిలోని ఎస్పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించే ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడిం చారు.కేసు దర్యాప్తు కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఫిర్యాదుదారుడి పేరు, ఇతర వివరాలను ఏసీబీ గోప్యంగా ఉంచింది.

**లంచం అడిగితే 1064కు ఫిర్యాదు చేయండి**
ప్రభుత్వ అధికారి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు వెంటనే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. వాట్సాప్ 9440446106 ద్వారా కూడా ఏసీబీని సంప్రదించవచ్చని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రముఖ బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన ఏసీబీ క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.ఫిర్యాదుదారు/బాధితుడి పేరు, వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.

# నాగోల్ పోలీస్ స్టేషన్‌లో డీసీపీ బి. అనూరాధ తనిఖీ

**రికార్డులు, కేసుల దర్యాప్తు, ప్రజా సేవలపై సమీక్ష**










**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
ఎల్‌బీనగర్ డీసీపీ బి. అనూరాధ, ఐపీఎస్ నాగోల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల నిర్వహణ, విభాగాల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను క్షుణ్ణంగా పరిశీలించారు.కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల పరిస్థితి తదితర అంశాలను ఆమె సమీక్షించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలు, విధి నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, సంక్షేమం, సమర్థవంతమైన విధి నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని డీసీపీ సూచించారు. ప్రజలు తమ సమస్యలపై పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వేగంగా స్పందించి, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన పోలీసింగ్ అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి అధికారి, సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని డీసీపీ బి. అనూరాధ సూచించారు.

# పిటిషనర్లతో నేరుగా మాట్లాడిన సీపీ బి. సుమతి

**- ఫిర్యాదులపై సత్వర స్పందన..**
**- సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు**







**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం చూపేందుకు మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ప్రత్యేక దృష్టి సారించారు. సీపీ కార్యాలయానికి వచ్చిన పిటిషనర్లతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**పిటిషనర్లతో ముఖాముఖి.. సమస్యలపై ఆరా!**
ఈ సందర్భంగా పిటిషనర్లు అందించిన ఫిర్యాదులను సీపీ స్వయంగా పరిశీలించి, వాటి వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం వద్దు**
ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసులను ఆశ్రయించినప్పుడు వారి ఫిర్యాదులను బాధ్యతగా స్వీకరించి, న్యాయబద్ధంగా పరిష్కరించేలా అధికారులు, సిబ్బంది పనిచేయాలని సీపీ సూచించారు.ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్, ఫిర్యాదులపై తక్షణ స్పందనకు ప్రాధాన్యత ఇస్తామని పోలీస్ కమిషనర్ బి. సుమతి స్పష్టం చేశారు.

# విద్యార్థులకు షీ టీమ్స్ అవగాహన

**సైబర్ నేరాలు, లోన్ యాప్ మోసాలపై అప్రమత్తతే రక్షణ**







**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
విద్యార్థులు సైబర్ నేరాలు, మహిళలు--బాలల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని షీ టీమ్స్ మేడిపల్లి పోలీసులు సూచించారు. ఘట్‌కేసర్‌లోని కేంద్రీయ విద్యాలయంలో షీ టీమ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ నేరాలు, లోన్ యాప్ మోసాలు, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలలపై వేధింపులు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, లింగ సమానత్వం, మంచి స్పర్శ--చెడు స్పర్శ వంటి కీలక అంశాలపై విద్యార్థులకు వివరించారు.

**సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి**
ఆన్‌లైన్‌లో అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులు, యాప్‌లను వినియోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. లోన్ యాప్‌ల పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు.అలాగే మహిళలు, బాలికల భద్రత కోసం షీ టీమ్స్ అందిస్తున్న సేవలు, జణజుఔ కౌన్సెలింగ్ కేంద్రాలు, T-Safe యాప్ గురించి వివరించారు. నేరాల నియంత్రణలో జజుం కెమెరాల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు తమకు ఎదురయ్యే సమస్యలను భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.“అవగాహనతో అప్రమత్తంగా ఉండండి.. సురక్షితంగా ఉండండి” అంటూ షీ టీమ్స్ మేడిపల్లి పోలీసులు విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి: కాంగ్రెస్ పార్టీ అమీన్‌పూర్ పట్టణ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి



**అమీన్‌పూర్, సెప్టెంబర్ 01:**
ఆపదలో ఉన్న పేద ప్రజలకు భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని కాంగ్రెస్ పార్టీ అమీన్‌పూర్ పట్టణ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కాటా శ్రీనివాస్ గౌడ్ మార్గదర్శకత్వంలో, అమీన్‌పూర్ నివాసి శ్రీమతి కడియాల జయమ్మకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి పత్రాన్ని (చెక్కును) ఆయన మంగళవారం లబ్ధిదారురాలికి అందజేశారు.ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలా ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో పార్టీ సమన్వయకర్త కాటా శ్రీనివాస్ గౌడ్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గంలోని అర్హులైన పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కాంగ్రెస్ శ్రేణులు నిరంతరం కృషి చేస్తాయని ఆయన స్పష్టం చేశారు. బాధితులకు ఎలాంటి కష్టం వచ్చినా పార్టీ తరపున ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘ భవనానికి సొంత నిధులతో బోరు మోటర్ - చేగుంట ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ



**చేగుంట సెప్టెంబర్ 1**
చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ముదిరాజ్ భవనం కమిటీ హాల్ ఆవరణలో మండల ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షులు, చేగుంట ఉప సర్పంచ్, పేదల పెన్నిధి మహమ్మద్ రఫీ సొంత నిధులతో బోరు వేయించడంతో పాటు మోటర్ ను దింపించారు. మంగళవారం రోజు బోరు మోటర్ ను ప్రారంభించిన అనంతరం మహమ్మద్ రఫీ మాట్లాడుతూ వివిధ గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సొంత నిధులతో అనేక అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముదిరాజ్ సంఘం సభ్యులు కోరిక మేరకు వారికి బోరు మోటర్ వేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బేగంపేట జగదీశ్వర్ ఉప సర్పంచ్ చౌదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నాగభూషణం, ముదిరాజ్ సంఘ సభ్యులు కత్తుల రాజు, మల్లేశం, రాములు గడ్డ చంద్రం, గడీల రాజు ,అక్కల మహేష్ ,మల్లేశం నీల నర్సింలు, వార్డు సభ్యులు,భిక్ష పతి వంశీ ,కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి



**చేగుంట, సెప్టెంబర్ 1**
తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో గతంలో ప్రకటించిన విధంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రాల్లో కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వం ఇచ్చిన 59 హామీలలోని ఐదు హామీలను తప్పనిసరిగా నెరవేర్చాలని ఈ సందర్భంగా సంఘ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, నిలిచిపోయిన కరువు భత్యాలను విడుదల చేస్తూ, మంచి అదనపు వేతనంతో వేతన సవరణను వెంటనే ప్రకటించాలని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ బాల్ లక్ష్మి, మండల విద్యాధికారి నీరజ, మండల అభివృద్ధి అధికారి,కార్యాలయ సిబ్బంది విజయ్ శ్రీనివాస్ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు పెంటా గౌడ్, మనోహర్ రావు, జగన్ లాల్, నరసింహారావు, యాదగిరి, బాలపోచయ్య, నరసింలు, నగేష్, సురేందర్, సిద్దిరాములు, కిషన్, సుధాకర్ రెడ్డి, పాషా, సలీం తదితరులు పాల్గొన్నారు.

బుధవారం,
సెప్టెంబర్ 02, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ప్రమాదంలో గాయపడిన యాదమ్మకు పరామర్శ.

### - మృతుడి కుటుంబానికి సంతాపం.



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 1**
దౌల్తాబాద్ మండలంలోని గొడుగుపల్లి గ్రామానికి చెందిన కర్రె యాదమ్మ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు ఆసుపత్రికి వెళ్లి యాదమ్మను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అదేవిధంగా బీఆర్ఎస్ నాయకుడు కేర్ భీమసేన గారి తమ్ముడు ఐదు రోజుల క్రితం మృతి చెందిన విషయం తెలుసుకుని, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ విషాద సమయంలో తమకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ నల్ల ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు బాలశేఖర్ రెడ్డి, మద్దెల మల్లేష్, నల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలపై పోలీసుల నజర్!

### - అత్తాపూర్‌లో రౌడీషీటర్లకు కఠిన హెచ్చరికలు





**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అత్తాపూర్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా "రౌడీ షీటర్లపై నజర్" పేరుతో ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని మంగళవారం అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన 72 మంది రౌడీషీటర్లలో 45 మంది కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా రౌడీషీటర్లకు పలు కఠిన ఆదేశాలు, హెచ్చరికలు జారీ చేశారు. గణేష్ ఉత్సవాల సమయంలో ఎలాంటి నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడటం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా అవాంఛనీయ సంఘటనలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అలాగే రౌడీషీటర్లలో ఎవరైనా ఊరు విడిచి వెళ్లాల్సి వస్తే సంబంధిత సెక్టార్ ఎస్ఐకి ముందస్తు సమాచారం ఇచ్చి అనుమతి తీసుకోవాలని పోలీసులు స్పష్టం చేశారు. పోలీసుల ఆదేశాలను ఉల్లంఘించినా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ ప్రత్యేక నిఘా కొనసా గిస్తుందని అధికారులు తెలిపారు. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎ. సీతయ్య, ఎస్ఐలు శ్రీనివాసులు, జయరాజ్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి:సర్పంచ్ పంజా స్వామి.

### - గాజులపల్లిలో డ్రైడే.. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన.
### - దోమల నివారణకు డ్రైడే.



**దౌల్తాబాద్ సెప్టెంబర్ 1**
దౌల్తాబాద్ మండలంలోని గాజులపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇళ్ల పరిసరాలు, వీధులు, నీటి నిల్వ ప్రదేశాలను పరిశీలించి, నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. దోమల వృద్ధికి కారణమయ్యే పరిసరాలను గుర్తించి వాటిని తొలగించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇళ్లలోని నీటి నిల్వలను ఎప్పటికప్పుడు ఖాళీ చేసి పాత్రలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ డ్రైడే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ పంజ స్వామి మాట్లాడుతూ.. గ్రామంలో పారిశుధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జనగామ మల్లారెడ్డి,పంచాయతీ కార్యదర్శి నరసింహులు, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు, అంగన్వాడీ టీచర్ సరోజన, గ్రామ సిబ్బంది, పాల్గొన్నారు.

# వివేక్‌నగర్ బస్తీ దవాఖానాలో రాష్ట్ర అధికారుల ఆకస్మిక తనిఖీ

### - పారిశుధ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి.. అనధికార కార్యకలాపాలపై ఆగ్రహం









**మేడ్చల్-మల్కాజ్గిరి, సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
వివేక్‌నగర్‌లోని బస్తీ దవాఖానాను రాష్ట్ర ప్రోగ్రామ్ అధికారి డా. ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. ఆనంద్ కలిసి సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఒకే ప్రాంగణంలో వార్డు కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రం, బస్తీ దవాఖానా కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. దవాఖానా పరిసరాల్లో పరిశుభ్రత, భద్రత, ప్రజలకు అనుకూలమైన వాతావరణం కల్పించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీ సందర్భంగా ప్రాంగణంలో అనధికారికంగా వాహనాల పార్కింగ్ చేయడం, కార్యాలయ భవనం పరిసరాల్లో అనధికారిక సమావేశాలు నిర్వహించడం, కార్యాలయ సమయం అనంతరం ప్రాంగణాన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అదేవిధంగా ప్రాంగణంలో ఖాళీ మద్యం సీసాలు, వినియోగించిన పేపర్ ప్లేట్లు, గ్లాసులు, ఇతర వ్యర్థాలు పేరుకుపోయినట్లు గుర్తించి వెంటనే పారిశుధ్య చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**స్థానికుల నుంచి ఫిర్యాదులు లేకపోవడంతో సంతృప్తి**
ఈ సందర్భంగా అధికారులు స్థానికులతో మాట్లాడి బస్తీ దవాఖానాలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. దవాఖానా సేవలకు సంబంధించి స్థానికుల నుంచి ఎలాంటి ప్రధాన ఫిర్యాదులు లేకపోవడంతో అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాంగణంలో వాహనాల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత ట్రాఫిక్ అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే తక్కువ ఎత్తులో ఉన్న సరిహద్దు గోడకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**పరిశుభ్రతపై ప్రత్యేక ఆదేశాలు**
శానిటేషన్ ఇన్‌చార్జ్ తన బృందంతో ప్రాంగణాన్ని పరిశీలించి పూర్తిస్థాయి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులు స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడంతో పాటు దవాఖానా పరిసరాలను పరిశుభ్రంగా, సురక్షితంగా ఉంచేందుకు అవసరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయని డా. కె. ఆనంద్ తెలిపారు.

# కాంగ్రెస్ టౌన్ యువజన అధ్యక్షుడిగా అఖిల్ మాల...!

### - యువతను సమీకరించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తా..!!



**జనగామ/ బచ్చన్నపేట, సెప్టెంబర్ 1**
జనగామ జిల్లా బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ యువజన అధ్యక్షుడిగా అఖిల్ మాల నియమితులయ్యారు. పార్టీ అధిష్ఠానం తన పై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అఖిల్ మాల మాట్లాడుతూ... తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని తెలిపారు. పట్టణంలోని యువతను కాంగ్రెస్ పార్టీతో అనుసంధానం చేస్తూ, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. యువత సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అఖిల్ మాల పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులకు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అఖిల్ మాల నియామకం పై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ... ఆయనకు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ శ్రేయోభిలాషులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ 420 హామీలు.. బూటకపు 6 గ్యారంటీలపై బీఆర్ఎస్ సమరశంఖం

### - సెప్టెంబర్ 2 నుంచి కూకట్‌పల్లిలో డివిజన్ స్థాయి ప్రజా సమావేశాలు



**కూకట్‌పల్లి, ప్రతినిధి శ్రవణ్ కుమార్ సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ ఉద్యమాన్ని ఉధృతం చేయనుందని కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ కోఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా తెలిపారు. కాంగ్రెస్ హామీలను ప్రజలకు గుర్తుచేస్తూ ఇప్పటికే నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇకపై డివిజన్ స్థాయిలో ప్రజా సమావేశాలు నిర్వహించి ప్రజాక్షేత్రంలో పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబర్ 2 నుంచి ప్రారంభమయ్యే డివిజన్ స్థాయి ప్రజా సమావేశాలకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఆయా డివిజన్లలో మాజీ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

డివిజన్‌ల వారీగా సమావేశాల షెడ్యూల్
- సెప్టెంబర్ 2: బోయినపల్లి డివిజన్
- సెప్టెంబర్ 4: బాలానగర్ డివిజన్
- సెప్టెంబర్ 5: బేగంపేట డివిజన్
- సెప్టెంబర్ 6: ఫతేనగర్ డివిజన్
- సెప్టెంబర్ 7: మూసాపేట్ డివిజన్
- సెప్టెంబర్ 8: అల్లాపూర్ డివిజన్
- సెప్టెంబర్ 9: బాలాజీనగర్, కేపీహెచ్‌బీ డివిజన్ల సంయుక్త సమావేశం
- సెప్టెంబర్ 10: కూకట్‌పల్లి డివిజన్

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు, గ్యారంటీలను ప్రజలకు వివరించడంతో పాటు వాటి అమలుపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు డివిజన్ స్థాయిలో ప్రజా మద్దతు కూడగడతామని సతీష్ అరోరా అన్నారు. "కాంగ్రెస్ హామీలపై ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలి. బాకీగా ఉన్న హామీలను గుర్తుచేస్తూ ఇంటింటికీ 'బాకీ కార్డులు' చేరేలా ప్రచారం నిర్వహించాలి" అని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలను చైతన్యపరచడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలుపై పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టి, రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు.

# పాఠశాల విద్యార్థులకు 71 సైకిళ్ల పంపిణీ.

**- యోగా, స్వీయ రక్షణ శిక్షణ ప్రారంభం**






**రామగుండం, సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్):** ఎన్టీపీసీ రామగుండం తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధి లక్ష్యంగా పలు సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా మంగళవారం పరిసర ప్రాంతాలలోని నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన 9వ తరగతి విద్యార్థులకు ఉచితంగా 71 సైకిళ్లను పంపిణీ చేశారు. దూరప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు పాఠశాలలకు సులభంగా, సమయానికి చేరుకునేందుకు ఈ సైకిళ్లు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంతో పాటు, సదరు పాఠశాలల 8వ, 9వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా యోగా మరియు స్వీయ రక్షణ (సెల్ఫ్ డిఫెన్స్) శిక్షణ తరగతులను కూడా అధికారికంగా ప్రారంభించారు. విద్యార్థులలో శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణతో పాటు ఆపద సమయాల్లో తమను తాము కాపాడుకునే నైపుణ్యాలను పెంపొందించడమే ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దీప్తి మహిళా సమితి (డీఎంఎస్) అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సైకిళ్లను అందజేసి, శిక్షణ తరగతులను ప్రారంభించారు. పరిసర ప్రాంతాల విద్యార్థుల సమగ్ర వికాసానికి, ఆరోగ్యం మరియు భద్రతకు ఎన్టీపీసీ రామగుండం నిరంతరం అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంఎస్ సీనియర్ సభ్యులు, ఎన్టీపీసీ సీఎస్ఆర్ ప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జంక్షన్ల వద్ద ట్రాఫిక్ కష్టాలకు చెక్!

**- జేఎన్టీయూ--రైదుర్గం మెట్రో మార్గంలో ప్రత్యేక క్యారేజ్‌వే పరిశీలన**





**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**

నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి వాహనాల రాకపోకలను మరింత సులభతరం చేసేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. రైదుర్గం, గచ్చిబౌలి ప్రాంతాల్లో ఉన్న యూ-టర్న్‌లు, ఫ్రీ లెఫ్ట్‌లను సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ పరిశీలించారు. వాహనాలు ఒకదానితో ఒకటి కలిసే ప్రాంతాలు, యూ-టర్న్‌ల వద్ద ఏర్పడుతున్న వాహనాల క్యూలు, రోడ్డు వెడల్పు, మలుపుల నిర్మాణం, పీక్ అవర్స్‌లో ఏర్పడుతున్న ట్రాఫిక్ రద్దీ, వాహనాల పరస్పర విరుద్ధ కదలికలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజా రవాణాకు ప్రాధాన్యత కల్పించడంతో పాటు యూ-టర్న్‌లు, జంక్షన్లను మరింత సమర్థవంతంగా పునర్వ్యవస్థీకరించే అవకాశాలపై అధ్యయనం చేశారు.

**జేఎన్టీయూ నుంచి రైదుర్గం వరకు ప్రత్యేక మార్గం**

మరోవైపు జేఎన్టీయూ నుంచి సింక్రోనీ (రైదుర్గం) మెట్రో స్టేషన్ వరకు ఉన్న రహదారి మార్గాన్ని కూడా అధికారులు పరిశీలించారు. కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మాదాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈ మార్గంలో ఐటీ ఉద్యోగుల రాకపోకలు అధికంగా ఉండటంతో ప్రత్యేక క్యారేజ్‌వే ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించారు. ముఖ్యంగా సోమవారం నుంచి శుక్రవారం వరకు పీక్ అవర్స్‌లో ఈ మార్గంలో భారీగా వాహనాల రద్దీ ఉంటుందని అధికారులు గుర్తించారు. ఐటీ ఉద్యోగులు సురక్షితంగా, వేగంగా గమ్యస్థానాలకు చేరుకునేలా ప్రత్యేక క్యారేజ్‌వే ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ కదలికలు మెరుగుపడటంతో పాటు ప్రధాన రహదారిపై రద్దీ కూడా తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ట్రాఫిక్ విలీన ప్రాంతాలు, రద్దీ ఏర్పడే పాయింట్లు, యూ-టర్న్‌ల వద్ద క్యూలు, రోడ్డు జ్యామితి, వాహనాల మలుపులు, పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి తగిన మార్పులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), సైబరాబాద్; సంక్రాంతి రవి కుమార్, డీసీపీ ట్రాఫిక్--×; జి. హనుమంతరావు, అదనపు డీసీపీ ట్రాఫిక్--×; కె. చంద్రశేఖర్ రెడ్డి, ఏసీపీ మాదాపూర్ ట్రాఫిక్ డివిజన్ పాల్గొన్నారు.

# శ్రీరామ్ కాలనీకి నిఘా కవచం

**- 32 కమ్యూనిటీ సీసీ కెమెరాలు ప్రారంభం**






**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)**

ప్రజల భద్రతను మరింత పటిష్టం చేయడంతో పాటు నేరాల నియంత్రణకు పహాడీషరీఫ్ పోలీసులు చర్యలు చేపట్టారు. పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరామ్ కాలనీలో ఏర్పాటు చేసిన 32 కమ్యూనిటీ సీసీటీవీ కెమెరాలను ఆర్‌జీఐఏ డివిజన్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ మంగళవారం ప్రారంభించారు. శ్రీనగర్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కమ్యూనిటీకి చెందిన దాతల సహకారంతో కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. దీంతో కాలనీలోని ప్రధాన ప్రాంతాలు, రహదారులు, అనుమానాస్పద కదలికలపై నిరంతర నిఘా కొనసాగనుంది. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, పహాడీషరీఫ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన పరిశ్రమల యజమానులు, దాతలను అభినందించారు. కమ్యూనిటీ సీసీ కెమెరాల ద్వారా నేరాలను ముందుగానే అడ్డుకోవడంతో పాటు నేరాలకు పాల్పడిన వారిని త్వరగా గుర్తించి పట్టుకునేందుకు పోలీసులకు సహకారం అందుతుందని తెలిపారు. అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా, నేరాల దర్యాప్తు, నేరస్థుల కదలికల గుర్తింపు, శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని అధికారులు పేర్కొన్నారు. సురక్షిత నగర నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని అధికారులు తెలిపారు. ఇతర వ్యాపార వర్గాలు, పరిశ్రమల యజమానులు, కాలనీ సంక్షేమ సంఘాలు కూడా ముందుకు వచ్చి కమ్యూనిటీ సీసీటీవీ ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో పోలీసు నిఘాను మరింత విస్తరించి నేరరహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

# ప్రజల భద్రతే లక్ష్యంగా మల్కాజిగిరి కమిషనరేట్‌లో విజిబుల్ పోలీసింగ్

**సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అవగాహన.. “మీ సురక్ష”, “నేను సైతం 2.0” కార్యక్రమాలు**





**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)** ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు నేరాల నియంత్రణ, ప్రజా భద్రతే లక్ష్యంగా మల్కాజిగిరి కమిషనరేట్ పోలీసులు విస్తృతంగా కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా విజిబుల్ పోలీసింగ్, వాహనాల తనిఖీలు చేపట్టి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో పోలీసుల ఉనికిని పెంచి ప్రజలకు భద్రతా భరోసా కల్పించారు.

అదేవిధంగా సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. సైబర్ మోసాలకు గురికాకుండా అపరిచిత లింకులు, ఫోన్ కాల్స్, సందేశాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువతకు అవగాహన కల్పించారు. “మీ సురక్ష”, “నేను సైతం 2.0” కార్యక్రమాల ద్వారా ప్రజలను పోలీసింగ్‌లో భాగస్వాములను చేస్తూ, నేరాల నివారణలో ప్రజల సహకారం తీసుకునే దిశగా చర్యలు చేపట్టారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత పోలీసు సిబ్బంది స్పందించేలా చర్యలు చేపట్టారు. ప్రజలతో సత్సంబంధాలు పెంపొందిస్తూ.. నేరాలకు అడ్డుకట్ట వేస్తూ.. భద్రతపై భరోసా కల్పిస్తూ మల్కాజిగిరి పోలీసులు చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై జోనల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

**దరఖాస్తుల పరిశీలన.. ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**




**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 1 (పీపుల్స్ న్యూస్)** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. నిజాంపేట్ సర్కిల్‌లోని ప్రగతి నగర్, బండారి లేఅవుట్ ప్రాంతాల్లో, గాజులరామారం సర్కిల్‌లోని నెహ్రూ నగర్, సూరారం వార్డుల్లో జరుగుతున్న ా×= హియరింగ్ ప్రక్రియను జోనల్ కమిషనర్ ాజు=ాంతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా హియరింగ్ కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ, వివరాల పరిశీలన, సంబంధిత ధ్రువపత్రాల వెరిఫికేషన్ తదితర ప్రక్రియలను అధికారులు పరిశీలించారు. ఎలాంటి జాప్యం లేకుండా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హత కలిగిన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రజలు వ్యక్తం చేస్తున్న సందేహాలు, అభ్యంతరాలు, ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హియరింగ్ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణలో ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి, అర్హులైన ఓటర్ల హక్కులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారు.

# సీఎం రేవంత్ ప్రజా పాలన భేష్

- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన అద్భుతం
- అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందుకు
- బిఆర్ఎస్ నేతల ఆరోపణలు అర్థరహితం
- డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కాంగ్రెస్ రాష్ట్ర నేత ఆళ్ల మురళి



**భద్రాద్రి కొత్తగూడెం:** సీఎం రేవంత్ రెడ్డి పాలన భేష్ అని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాల ను చేపట్టడం జరిగిందని డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కాంగ్రెస్ రాష్ట్ర నేత ఆళ్ల మురళి అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి
రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా పాలన వచ్చి వెయ్యి రోజులు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యానగర్ కాలనీలో ఉన్న మంత్రి పొంగిలేటి శీను అన్న క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నీళ్లు నిధులు నియామకాలు దళిత ముఖ్యమంత్రి, 3ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి అంటూ మాయ మాటలతో పది సంవత్సరాలు పాటు కుటుంబ పాలన సాగించి రాష్ట్రాన్ని దోచుకుని దాచుకొని రాష్ట్రాన్నిఅప్పుల కుప్పగా చేసిన ఘన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదని విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు 25 లక్షల రైతు కుటుంబాలకు రెండు లక్షల రుణమాఫీ, 12 వేల రైతు భరోసా, రైతులకు ఉచిత కరెంటుతో పాటు వరి ధాన్యంస న్నాలుకు 500 బోనస్, మహిళ సోదరీమణులకు ఉచిత బస్సు సౌకర్యంకల్పించడం జరిగిందన్నారు. 15 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు సన్నబియ్యం, 55 లక్షల కుటుంబాలుకు 200 యూనిట్లు ఉచిత కరెంటు, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, ప్రతి నియోజక వర్గానికి 200 కోట్లతో పేద విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ ఏర్పాటు, 72,000 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు, 500 కే గ్యాస్ సిలిండర్, కొత్తగా రెండున్నర లక్షల వితంతు ఒంటరి మహిళ దివ్యాంగులకు ఆసరా పెన్షన్స్ మంజూరి, ఇలా దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రం అమలు చేయనన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక రేవంత్ రెడ్డి ప్రభుత్వమని కొనియాడారు. ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు సాగిస్తున్న సుపరిపాలన చూసి ఓర్వలేని బిఆర్ఎస్, బిజెపి, ప్రతిపక్షాలు సూర్యుడిపై ఉమ్మి వేసినట్లుగా ఆరోపణలు చేస్తున్నారని వీరి ఆరోపణలు గాలిలోనే కలిసిపోతాయని ప్రజలు వీరిని నమ్మరని తిరిగి మళ్లీ కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యాన్నే ప్రజలు ఎన్నుకుంటారని జోష్యం చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వై.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మంద హనుమంతు, ఎస్కే జానీ పాషా, కోశాధికారి కొదుమూరి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పైడా రాజేంద్రప్రసాద్ లోశెట్టి నాగార్జున, జిల్లా కార్యదర్శి ఆంతోటి పాలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతలపూడి రాజశేఖర్, మండల అధ్యక్షులు భువన సుందర్ రెడ్డి, నర్రా అజయ్ కుమార్, జేమ్స్, సునీల్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రపూర్ రాజశేఖర్, శ్రీనివాసరావు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా సాగు లెక్క



**భీమిని :** పంటల సాగు వివరాలు పక్కాగా నమోదు చేసేందుకు వ్యవసాయ శా ఖ అధికారులు డిజిటల్ క్రాప్ సర్వేకు శ్రీకారం చుట్టా రు. ఈ మేరకు జిల్లాలో ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక వలంటీర్ చొప్పున నియమించింది. సర్వే కోసం ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించింది. ఈ మేరకు వలం టీర్లు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోని పంటల వివరాలను దానిలో నమోదు చేయాల్సి ఉంటుంది. ముందుగా ఏ ఈవోలతో సర్వే చేయించాలనే ప్రణాళికలు ఉన్నా వారు ఇతరత్రా పనులతో బిజీగా ఉండటంతో వలంటీర్ల ని యామకానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఎంపికైన వలంటీర్లు జిల్లాలో రెవెన్యూ గ్రామా ల్లో సర్వే పనులను ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా వానాకాలం సీజన్‌లో ఇప్పటి వరకు 3.05 లక్షల ఎకరా లు సాగులోనికి వచ్చాయి.

**ఇప్పటికే 335 మంది నియామకం...**

జిల్లాలో ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒకరు చొప్పున మొత్తం 367 మంది వలంటీర్లను ఎంపి క చేయాల్సి ఉంది. ఇప్పటికే 335 మంది వలంటీర్లను రిజిస్ట్రేషన్ చేశా రు. వారు తమకు కేటాయించిన రెవెన్యూ గ్రామా ల్ల స ర్వే పనులను ప్రారంభించారు. వారు సర్వేలో తేలిన వి వరాలను ఆన్‌లైన్ నమోదు చేస్తున్నారు. మిగతా వా లంటీర్ల 32 మందిని త్వరలోనే నియామకం చేపట్టను న్నట్లు అధికారులు తెలిపారు. కాగా ఎంపిక చేసిన వ లంటీర్లు సదరు రెవెన్యూ గ్రామానికి చెందిన వారై ఉం డాలి. వారు ఆండ్రాయిడ్ 11 ఫోన్‌ను కలిగి ఉండి కనీ సం పదో తరగతి వరకు పాస్ అయి ఉండాలి.ఎంపికైన

**వలంటీర్లకు ఆన్‌లైన్‌లో శిక్షణ...**

ఎంపికైన వలంటీర్లకు ఆయా రెవెన్యూ గ్రామాల్లో స ర్వే పనులను ప్రారంభించారు. ప్రభు త్వం నిర్దేశించిన ప్రకారం 45 రోజుల లోపు వీరు తమకు కేటాయించిన గ్రామాల్లో శాటిలైట్ ఆధారంగా డిజిటల్ సర్వేను పూర్తి చేయాల్సి ఉంటుంది. వివరాలను ఏరోజుకు ఆ రోజు యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఇలా అప్‌లోడ్ చేసిన ఒక్కోదానికి కేంద్రం ఏడు రూపాయలు చెల్లిస్తుం ది. ఆన్ లైన్ విధానం ద్వారా వీరికి డబ్బులు చెల్లించనున్నారు. ఎంపికైన వలంటీర్లకు ఇప్పటికే యాప్ విని యోగం, పంటల సాగు నమోదు విషయంలో ఆన్‌లైన్ ద్వారా శిక్షణ పూర్తి చేసుకున్నారు.

**సర్వేతో లాభాలు...**

రైతులు సాగు చేస్తున్న పంటల వివరాల సేకరణతో జిల్లాలో ఏ పంటలు ఎంత మేరకు సాగు అవుతుంది అనే విషయాలు ఖచ్చితమైన డేటా అందుబాటులోనికి వస్తుంది. దీని ఆధారంగానే రైతులకు ఎరువులు, ఇతర సంక్షేమ పథకాలు, పంటల నష్ట పరిహారాలు వంటివి రైతులకు అందుతాయి. సన్న ధాన్యానికి రూ. 500 బో నస్, రైతుబంధు, ఇతర ప్రభుత్వ పథకాలు వర్తించే అవకాశాలు ఉన్నాయి. అలాగే సర్వేలో నమోదు చేసిన మేరకు రైతులు పండించిన పంటల ఉత్పత్తులకు సరైన ఉంటాయి.

# పేదల సామాజిక గౌరవానికి ప్రతీక నూతన రేషన్ కార్డు

- మంత్రి సీతక్క



**ములుగు జిల్లా,**

ములుగు జిల్లా మల్లంపల్లి మండలాల లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్‌తో కూడిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ములుగు మండలానికి 1,809, మల్లంపల్లి మండలానికి 621 చొప్పున మొత్తం 2,430 నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క గారు మాట్లాడుతూ, రేషన్ కార్డులు లేని కారణంగా అర్హులైన పేదలు సన్నబియ్యం పథకానికి దూరం కావద్దనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతన కార్డులను మంజూరు చేస్తోందని తెలిపారు. ఈ సంవత్సరంలో 12,802 నూతన రేషన్ కార్డుల ద్వారా 36,405 మంది కుటుంబ సభ్యులకు సన్నబియ్యం పథకం ప్రయోజనాన్ని అందిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 15 లక్షలకు పైగా నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసినట్లు వివరించారు. మార్కెట్‌లో సన్నబియ్యం కొనుగోలు చేయడం పేద కుటుంబాలకు భారంగా మారిందని, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడంతో ఆ కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతోందని అన్నారు.గతంలో పెద్ద పరిమాణంలో ఉండే రేషన్ కార్డులను తీసుకెళ్లడంలో ఇబ్బందులు ఉండేవని, ప్రస్తుతం జేబులో సులభంగా తీసుకెళ్లగలిగేలా స్మార్ట్ కార్డులను రూపొందించి అందిస్తున్నామని తెలిపారు. రేషన్ సరుకులు పొందడానికే కాకుండా వివిధ ధ్రువపత్రాల జారీ, ఆరోగ్యశ్రీ తదితర అవసరాలకు కూడా రేషన్ కార్డు ఉపయోగపడుతుందని అన్నారు. అర్హులైన పేదలకు ప్రాధాన్యమిస్తూ నూతన కార్డులను అందిస్తున్నామని, ఇంకా కార్డులు అందని అర్హులకు రానున్న రోజుల్లో అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మున్సిపాలిటీ చైర్‌పర్సన్ చింత నిప్పుల చంద్రకళ, కౌన్సిలర్ గుండోజు పావని, డీసీఎస్ఓ ఫైజల్ హుస్సేని, డీఎం కృష్ణవేణి, తహసీల్దార్లు, నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ.పి.ఎస్ పెన్షన్ స్కీమ్ ను అమలు చేయాలి



**హనుమకొండ,**

ఓ. పి. ఎస్ పెన్షన్ స్కీమును అమలు చేయాలి అని ప్రభుత్వ జూనియర్ కళాశాల ( కో-ఎడ్యుకేషన్), హనుమకొండ. భోజన విరామ సమయంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పెన్షన్ విద్రోహ దినంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు కళాశాలలో నిరసన చేపట్టారు పెన్షన్ ఫండ్ రెగ్యులేటర్ అండ్ డెవలప్మెంట్ అథారిటీ బిల్లు రద్దు చేయకపోతే ప్రస్తుతం పాత పెన్షన్ విధానంలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయులకు కూడా భవిష్యత్తులో పెన్షన్ రద్దు చేసే అవకాశం ఉంది కావున ఒక్కరి కోసం అందరం అందరి కోసం ప్రతి ఒక్కరు నినాదంతో ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు.

ఈ కార్య క్రమ ంలో అధ్యాపకులు సాంబశివయ్య, బిక్షపతి, ప్రసాద్, సురేష్ బాబు, సుమ న్,దయాకర్, వివేక్, రాజేంద్రప్రసాద్, శోభ, రేవతి,సరిత, సువర్ణ, జ్యోతి, రజిత, ఫర్జానా, భావన, రాజ్ కుమార్, విజయ్ చందర్, ప్రసాద్, చిరంజీవి, రఘునందన్, వేణు రావు, రాజేష్, ప్రశాంత్, రాజకుమార్, భవాని సాగర్, యాదయ్య, ప్రవీణ్, రాజేందర్, రమేష్ అధ్యాపకేతర సిబ్బ ంది నవీన్ కుమార్, భరత్, సుమన్, కళావతి, శారద పాల్గొన్నారు.

# భద్రాద్రి విమానాశ్రయకు కదలిక

- 7న క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర సాంకేతిక బృందం
- నాలుగైదు ప్రత్యామ్నాయ స్థలాలపై లోతైన అధ్యయనం
- నివేదిక అనుకూలిస్తే తక్షణమే తదుపరి చర్యలు

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ





**భద్రాద్రి కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దశాబ్దాల కల సాకారం దిశగా మరో కీలక ముందడుగు పడింది. జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా సెప్టెంబరు 7న కేంద్ర సాంకేతిక బృందం తెలంగాణలో పర్యటించనుంది. నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రన్‌వే నిర్మాణానికి అనుకూలత భౌగోళిక పరిస్థితులు వాతావరణం భూసేకరణ తదితర అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసి కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుపై చర్చించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లాకు కలిగే రవాణా పారిశ్రామిక పర్యాటక ప్రయోజనాలను కేంద్ర మంత్రికి వివరించారు.

**గత అడ్డంకులు.. కొత్త ఆశలు..**

గతంలో గుర్తించిన రెండు ప్రాంతాలు సాంకేతిక కారణాలతో అనుకూలంగా లేవని తేలడంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొత్తగా నాలుగైదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఈ ప్రాంతాల్లో భూసేకరణ సౌలభ్యం రన్‌వే నిర్మాణానికి అనువైన భూభాగం వాతావరణ పరిస్థితులు వంటి కీలక అంశాలను నిపుణుల బృందం నిశితంగా అధ్యయనం చేయనుంది.

**ఢిల్లీ వేదికగా కీలక భేటీ..**

ఈ పరిణామాలపై మంగళవారం న్యూఢిల్లీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి సవివరంగా తీసుకెళారు. జిల్లా అభివృద్ధిలో విమానాశ్రయం పోషించే పాత్రను స్థానికుల రవాణా అవసరాలను మంత్రి తుమ్మల వివరించగా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన వెంటనే విమానాశ్రయం ఏర్పాటుకు తదుపరి చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

**మైత్రి పునాదిగా విజ్ఞప్తి..**

ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో తనకున్న చిరకాల మైత్రిని కూడా మంత్రి తుమ్మల గుర్తుచేశారు. రామ్మోహన్ నాయుడు తండ్రి దివంగత నేత ఎర్రన్నాయుడుతో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావించారు. పుణ్యక్షేత్రం భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ఆధ్యాత్మిక సాంస్కృతిక ప్రాధాన్యాన్ని అలాగే జిల్లా ప్రజలకు విమానాశ్రయం వల్ల కలిగే ప్రయోజనాలను కేంద్ర మంత్రికి సవివరంగా వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లాను నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

**మరో రెండు ప్రతిపాదనలపైనా కదలిక..**

రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయ ప్రతిపాదనలపైనా కేంద్రంతో చర్చలు కొనసాగుతున్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల అంశంపై సెప్టెంబరు 2న ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. దీన్ని బట్టి రాష్ట్రవ్యాప్తంగా విమానయాన మౌలిక సదుపాయాల విస్తరణపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది.
కేంద్ర సాంకేతిక బృందం నివేదిక సానుకూలంగా వస్తే.. భద్రాద్రి కొత్తగూడెం గగనతలంలో విమానం రెక్కలు విప్పే రోజు ఎంతో దూరంలో లేదన్న ఆశాభావం జిల్లావాసుల్లో వ్యక్తమవుతోంది.

# సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన భూంపల్లి గ్రామస్తులు



**కామారెడ్డి జిల్లా**

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల నూతన సిఐ గా బాధ్యతలు స్వీకరించిన సీఐ వీరయ్య ను భూంపల్లి గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిశారు. నిజామాబాద్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ లో సిఐ గా ఉత్తమ సేవలందించి బదిలీపై సదాశివ నగర్ సిఐ గా బాధ్యతలు చేపట్టి నా సీఐ వీరయ్యను మర్యాద పూర్వకంగా కలిసిన గద్దల రవి, కాజపురం సాయిలు, తాడ్వాయి భాస్కర్, కొండి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట



**కల్వకుర్తి :** కల్వకుర్తి ప ట్టణ అభివృద్ధితో పాటు పే దల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంద ని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళ వారం కల్వకుర్తి పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎల్లికల్‌లో రోడ్‌లో నిర్మించిన బ్రిడ్జిని ప్రారం భించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్ట్రీట్ వెం డర్లకు ప్రొసీడింగ్స్, స్మార్ట్‌రేషన్‌కార్డులు, సీఎం ఆర్ఎఫ్ చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ప్రజల అవసరాల కనుగుణంగా మరి న్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని ఎమ్మెల్యే తెలి పారు. అనంతరం పట్టణంలో హై మాస్ట్ లైట్ల ను ప్రారంభించారు. కార్యక్రమం లో మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల, పీసీ బీ సభ్యుడు ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ స ర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల రాములు, మునిసిపల్ వైస్ చైర్మన్ షానవా జ్‌ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్‌కుమార్ యాదవ్, తహసీల్దార్ ఇబ్ర హీం, మునిసి పాల్గొన్నారు.

# తిలక్ వర్మ అజేయ శతకం..



## - విజయం ముంగిట సౌత్ జోన్!

దులీప్ ట్రోఫీ 2026లో భాగంగా నార్త్ జోన్‌తో జరుగుతున్న సెమీఫైనల్-2లో సౌత్ జోన్ పట్టు బిగించింది. తిలక్ వర్మ(250 బంతుల్లో 9 ఫోర్లతో 116 నాటౌట్) అజేయ శతకంతో సౌత్ జోన్ తొలి ఇన్నింగ్స్‌లో 117 పరుగుల భారీ ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. అనంతరం బౌలింగ్‌లోనూ సత్తా చాటడంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి నార్త్ జోన్ రెండో ఇన్నింగ్స్ 66 ఓవర్లలో 7 వికెట్లకు 256 పరుగులు చేసింది. సనత్ సంగ్వాన్(148 బంతుల్లో 8 ఫోర్లతో 76), ఆయుష్ డోసెజా(76 బంతుల్లో 5 ఫోర్లతో 52) హాఫ్ సెంచరీలో రాణించారు. క్రీజులో అన్షుల్ కాంబోజ్(29 బ్యాటింగ్) ఉన్నాడు. సౌత్ జోన్ బౌలర్లలో శ్రేయస్ గోపాల్, కావురి సాయితేజ, మహమ్మద్ నిదీష్ రెండేసి వికెట్లు తీయగా.. విద్వత్ కావేరప్ప ఒక వికెట్ పడగొట్టాడు. ప్రస్తుతం నార్త్ జోన్ 139 పరుగుల ఆధిక్యంలో ఉంది. బుధవారం ఈ మ్యాచ్‌కు ఆఖరి రోజు. తొలి సెషన్‌లోనే నార్త్ జోన్ మిగతా మూడు వికెట్లు తీస్తే సౌత్ జోన్ ముందు 200 లోపు లక్ష్యం నమోదవుతుంది. అప్పుడు సౌత్ జోన్ ఆడుతూ పాడుతూ లక్ష్యాన్ని ఛేదించి ఫైనల్‌కు అర్హత సాధించవచ్చు. ఈ మ్యాచ్ డ్రా అయినా టోర్నీ రూల్స్ ప్రకారం తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన సౌత్ జోన్ ఫైనల్ చేరుతుంది. ఇక 285/9 ఓవర్ నైట్‌స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన సౌత్ జోన్ 100.3 ఓవర్లలో 312 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ స్కోర్‌కు 27 పరుగులు జోడించిన అనంతరం టెయిలండర్ కావురి సాయితేజ(13) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో సౌత్ జోన్ ఇన్నింగ్స్ ముగిసింది. తిలక్ వర్మ అజేయంగా నిలవగా.. శ్రేయస్ గోపాల్(169 బంతుల్లో 11 ఫోర్లతో 87) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. నార్త్ జోన్ బౌలర్లలో గుర్నూర్ బ్రార్ (4/88) నాలుగు వికెట్లు తీయగా.. అర్ష్‌దీప్ సింగ్, అన్షుల్ కాంబోజ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. అబిద్ ముస్తాక్‌కు ఒక వికెట్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన నార్త్ జోన్ 59.1 ఓవర్లలో 195 పరుగులకు కుప్పకూలింది. ఖమ్రాన్ ఇక్బాల్(182 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 76) ఒక్కడే హాఫ్ సెంచరీతో సత్తా చాటగా.. కన్హయ వధవాన్(35) పర్వాలేదనిపించాడు. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. సౌత్ జోన్ బౌలర్లలో విద్వత్ కావేరప్ప(4/64) నాలుగు వికెట్లు తీయగా.. నిదీష్(2/36), తనయ్ త్యాగరాజన్(2/31) రెండేసి వికెట్లు పడగొట్టారు. కావురి సాయితేజ, శ్రేయాస్ గోపాల్‌కు చెరో వికెట్ దక్కింది.

# పీసీబీ నిర్ణయాలపై హర్ష భోగ్లే సెటైరికల్ పోస్ట్

ఇంగ్లండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడుతున్న పాకిస్థాన్‌కు తొలి రెండు మ్యాచ్‌ల్లో ఓటములు ఎదురయ్యాయి. ఇంకా మూడో టెస్ట్ మిగిలి ఉండగానే పీసీబీ జట్టులో పెద్ద ఎత్తున మార్పులు చేసింది. ఆటగాళ్లతో పాటు కోచింగ్ స్టాఫ్ విషయంలోనూ నిర్ణయాలు తీసుకుంది. దీంతో చివరి టెస్టులో పాకిస్థాన్ జట్టు రూపమే మారిపోనుంది. ఇదే సమయంలో ప్రముఖ కామెంటేటర్ హర్ష భోగ్లే ఎక్స్‌లో పెట్టిన ఓ పోస్ట్ వైరల్ అయింది. పాకిస్థాన్ బోర్డు తీసుకున్న నిర్ణయాలను వరుసగా ప్రస్తావిస్తూ ఆయన సెటైర్ వేశారు. ముఖ్యంగా సిరీస్ మొదటి మ్యాచ్ నుంచి మూడో మ్యాచ్‌కు వచ్చేసరికి పరిస్థితి ఎంతగా మారిందో తన పోస్ట్‌లో చెప్పారు. 'పాకిస్థాన్ క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం' అన్నట్టుగా హర్ష తన పోస్ట్ మొదలుపెట్టారు. తొలి టెస్టులో కెప్టెన్‌గా ఉన్న సల్మాన్ ఆఘాను రెండో టెస్టులో పక్కన పెట్టారని, ఇప్పుడు మూడో మ్యాచ్‌కు ముందే స్వదేశానికి పంపించారని రాశారు. సిరీస్ పూర్తికాకముందే హెడ్ కోచ్, బౌలింగ్ కోచ్ కూడా వెళ్లిపోయారని పేర్కొన్నారు. సీనియర్ వికెట్ కీపర్‌ను కూడా ఇంటికి పంపించారని చెప్పారు. కొత్తగా ఎంపికైన ఆటగాళ్లు ఇంగ్లండ్ వెళ్లేందుకు వీసాల కోసం ఎదురుచూస్తున్నారని, వీసాలు వచ్చినా వెంటనే టెస్ట్ మ్యాచ్‌కు సిద్ధమవడం మరో సమస్య అని రాశారు. చివర్లో ఎప్పటిలాగే మైదానం బయటే ఎక్కువ యాక్షన్ అంటూ పాకిస్థాన్ క్రికెట్‌పై సెటైర్ వేశారు. పీసీబీ మొత్తం ఏడుగురు ఆటగాళ్లను ప్రస్తుత టెస్ట్ స్క్వాడ్ నుంచి రిలీజ్ చేసింది. మహ్మద్ రిజ్వాన్, ఇమామ్ ఉల్ హక్, సల్మాన్ ఆఘా, అలీ ఉస్మాన్, ఆమిర్ జమాల్, అవైస్ జాఫర్, ఖుర్రం షష్జాద్ జాబితాలో ఉన్నారు. వీరితో పాటు హెడ్ కోచ్ సర్ఫరాజ్ అహ్మద్, బౌలింగ్ కోచ్ ఉమర్ గుల్ కూడా మూడో టెస్టుకు జట్టుతో కొనసాగడం లేదు. వారి స్థానంలో వైట్ బాల్ టీమ్‌తో పనిచేస్తున్న మైక్ హెస్సన్, ఆష్లే నాఫ్కే టెస్ట్ కోచింగ్ స్టాఫ్‌లో చేరారు. మూడు మ్యాచ్‌ల సిరీస్ మధ్యలోనే ఏడుగురు ఆటగాళ్లతో పాటు ఇద్దరు కోచ్‌ల విషయంలో మార్పులు రావడం పాకిస్థాన్ క్రికెట్‌లో కూడా ఆశ్చర్యపరిచే నిర్ణయం. వెళ్లిపోయిన ఆటగాళ్ల స్థానంలో పాకిస్థాన్ మరో ఏడుగురిని ఎంపిక చేసింది. సైమ్ అయూబ్, అబ్దుల్లా ఫజల్‌తో పాటు అరాఫత్ మిన్హాస్, మహ్మద్ ఇమ్రాన్ జూనియర్, సాద్ బైగ్, మహ్మద్ ఇమ్రాన్ రంధావా, రజావుల్లాను తీసుకుంది. ఇందులో సైమ్ అయూబ్, అబ్దుల్లా ఫజల్‌కు మాత్రమే టెస్ట్ అనుభవం ఉంది. ఇద్దరూ కలిపి ఇప్పటివరకు పది టెస్టులే ఆడారు. మిగతా ఐదుగురు టెస్ట్ క్రికెట్‌లో ఇంకా అరంగేట్రం చేయలేదు. అంటే మూడో మ్యాచ్‌కు తీసుకొచ్చిన జట్టులో అనుభవం తక్కువగా ఉన్న ఆటగాళ్లే ఎక్కువగా ఉన్నారు. వీరు సమయానికి ఇంగ్లండ్ చేరుకుని జట్టుతో ప్రాక్టీస్ చేయగలరా అన్నది కూడా మ్యాచ్‌కు ముందు తేలాల్సి ఉంది. మహ్మద్ రిజ్వాన్ ఇంగ్లండ్ సిరీస్‌లో నాలుగు ఇన్నింగ్స్‌లు ఆడాడు. హెడింగ్లీలో జరిగిన తొలి టెస్టులో 12, 41 పరుగులు చేసిన అతడు లార్డ్స్‌లో జరిగిన రెండో మ్యాచ్‌లో 7, 1 పరుగులకే ఔటయ్యాడు. వికెట్ కీపింగ్‌లో మాత్రం రిజ్వాన్‌కు మంచి కామెంట్స్ వచ్చాయి. ముఖ్యంగా మహ్మద్ అబ్బాస్ బౌలింగ్ చేస్తున్నప్పుడు వికెట్లకు దగ్గరగా నిలబడి చేసిన కీపింగ్ ఆకట్టుకుందని ప్రశంసలు దక్కాయి. కానీ బ్యాటింగ్‌లో నాలుగు ఇన్నింగ్స్‌ల్లో ఒక్క హాఫ్ సెంచరీ కూడా రాలేదు. కొంతకాలంగా అతని బ్యాటింగ్ ఫామ్‌పై విమర్శలు కూడా వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లోనే మూడో టెస్టుకు ముందు పీసీబీ రిజ్వాన్‌ను స్క్వాడ్ నుంచి రిలీజ్ చేసింది.

# అఫ్గాన్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు ప్రకటన

అఫ్గానిస్థాన్ జరిగే మూడు టీ20ల సిరీస్‌కు భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని 15 మంది సభ్యులతో కూడిన జట్టు వివరాలను మంగళవారం సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. గాయాలతో జట్టుకు దూరమైన స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాతో పాటు హర్షిత్ రాణా, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్‌లు పునరాగమనం చేశారు. అయితే ఈ నలుగురు ఫిట్‌నెస్ నిరూపించుకోవాలని బీసీసీఐ పేర్కొంది. ఫిట్‌నెస్ పరీక్షలో నెగ్గితేనే జట్టులో కొనసాగుతారని స్పష్టం చేసింది.సంజూ శాంసన్ రీఎంట్రీ ఇవ్వగా.. అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, శివమ్ దూబే, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌కు కూడా దూరమయ్యాడు. ప్రాక్టీస్‌లో అతని కాలికి గాయం కావడంతోనే ఎంపిక చేయలేదనే వాదన వినిపిస్తోంది. అయితే బీసీసీఐ మాత్రం హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ గురించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. నితీష్ రెడ్డి రీఎంట్రీ ఇవ్వడంతో సూర్యాన్ష్ షెడ్గే చోటు కోల్పోయాడు. ఆర్సీబీ ఆల్‌రౌండర్ కృనాల్ పాండ్యాను ఎంపిక చేస్తారని ప్రచారం జరిగినా.. సెలెక్టర్లు ఏ మాత్రం పట్టించుకోలేదు. జస్‌ప్రీత్ బుమ్రా,



హర్షిత్ రాణా రీఎంట్రీతో గుర్నూర్ బ్రార్, ప్రిన్స్ యాదవ్, యష్ ఠాకూర్ వంటి యువ పేసర్లకు అవకాశం లేకుండా పోయింది. సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో న్యూఢిల్లీ వేదికగా ఈ మూడు టీ20ల సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌కు అఫ్గానిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. అఫ్గాన్‌లో సరైన క్రికెట్ మైదానాలు లేకపోవడంతో ఆ జట్టు దుబాయ్, భారత్ వేదికగా తమ ఆతిథ్య మ్యాచ్‌లు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.అఫ్గాన్‌తో టీ20 సిరీస్ భారత జట్టు:శ్రేయస్ అయ్యర్(కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్(కీపర్), సంజూ శాంసన్(కీపర్), తిలక్ వర్మ(వైస్ కెప్టెన్) శివమ్ దూబే, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, జస్‌ప్రీత్ బుమ్రాలి, హర్షిత్ రాణాలి, నితీష్ కుమార్ రెడ్డిలి, వాషింగ్టన్ సుందర్‌లి.

# ఆ నలుగురు వచ్చారు

- జట్టులోకి బుమ్రా, నితీశ్, రానా, సుందర్
- అఫ్గాన్‌తో టీ20 సిరీస్‌కు భారత జట్టు ఎంపిక



**ముంబయి :** ఇటీవల గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో జాతీయ జట్టుకు దూరమైన ఆటగాళ్లు స్వదేశంలో జరుగనున్న అఫ్గనిస్తాన్‌తో టీ20 సిరీస్‌కు తిరిగి జట్టులోకి వచ్చారు. పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా, పేసర్ హర్షిత్ రానా, ఆల్‌రౌండర్లు నితీశ్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్‌లు నేరుగా జట్టులోకి వచ్చారు. అయితే, ఈ నలుగురు మెన్ బ్లూ తరఫున బరిలోకి దిగేందుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ లభించాల్సి ఉంటుంది. ఇటీవల జింబాబ్వే పర్యటనకు విశ్రాంతి తీసుకున్న ఆటగాళ్లు సంజు శాంసన్, అర్ష్ దీప్ సింగ్, అక్షర్ పటేల్‌లు సైతం జట్టులోకి వచ్చారు. ఇంగ్లాండ్ పర్యటనలో గాయపడి జింబాబ్వే టూర్‌కు దూరమైన స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి సైతం జట్టులో చోటు సాధించాడు.

రింకు సింగ్, ప్రభుసిమ్రన్ సింగ్, హర్ష్ దూబె, సూర్యాన్ష్ షెడ్గె, అశోక్ శర్మ, ప్రిన్స్ యాదవ్, మయాంక్ యాదవ్, యశ్ ఠాకూర్‌లు జింబాబ్వే పర్యటనకు వెళ్లినా.. తాజాగా అఫ్గనిస్తాన్‌తో సిరీస్‌కు చోటు కోల్పోయారు. భారత్‌తో మూడు టీ20ల సిరీస్‌కు అఫ్గనిస్తాన్ ఆతిథ్యం వహిస్తున్నప్పటికీ.. ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు న్యూఢిల్లీలోని ఫిరోజ్ షా కోట్ల మైదానంలో జరుగుతాయి. భారత్, అఫ్గనిస్తాన్ టీ20 సిరీస్ సెప్టెంబర్ 13న ఆరంభం కానుండగా, 15న రెండో టీ20, 17న ఆఖరు మ్యాచ్ జరుగుతాయి. అఫ్గాన్‌తో సిరీస్‌కు భారత టీ20 జట్టు శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, సంజు శాంసన్, ఇషాన్ కిషన్, తిలక్ వర్మ, శివం దూబె, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, జశ్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా.

# 13 ఏళ్ల తర్వాత ఫైనల్‌కు ఈస్ట్ జోన్!




ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ దులీప్ ట్రోఫీలో ఇషాన్ కిషన్ సారథ్యంలోని ఈస్ట్ జోన్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. మంగళవారం ముగిసిన సెమీఫైనల్లో సమష్టిగా రాణించిన ఈస్ట్ జోన్.. 4 వికెట్ల తేడాతో సెంట్రల్ జోన్‌ను ఓడించింది. టీమిండియా టీనేజ్ సెన్సేషన్, వైభవ్ సూర్యవంశీ(92, 40) విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈస్ట్ జోన్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. బౌలింగ్‌లో ముఖేష్ కుమార్(3/56, 4/44) సత్తా చాటాడు. దాంతో ఈస్ట్ జోన్ 13 ఏళ్ల తర్వాత దులీప్ ట్రోఫీ ఫైనల్‌కు దూసుకెళ్లింది. రెండు ఇన్నింగ్స్‌ల్లో వైభవ్ సూర్యవంశీనే టాప్ స్కోరర్‌గా నిలిచాడు. బ్యాటింగ్‌కు ప్రతికూలమైన వికెట్‌పై దూకుడైన బ్యాటింగ్‌తో ఈస్ట్ జోన్‌కు విజయాన్ని అందించాడు.ద

రెండు జట్ల మధ్య ప్రధాన వ్యత్యాసం వైభవ్ సూర్యవంశీ బ్యాటింగే. 159 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన ఈస్ట్ జోన్.. 39.3 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. వైభవ్ సూర్యవంశీ(43 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 40), కెప్టెన్ ఇషన్ కిషన్(41 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 39 నాటౌట్) రాణించారు. సెంట్రల్ జోన్ బౌలర్లలో హర్ష్ దూబే(4/53) నాలుగు వికెట్లు తీసినా ఫలితం లేకపోయింది. సారాన్ష్ జైన్, యశ్ ఠాకూర్ చెరో వికెట్ పడగొట్టారు. వైభవ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించాడు. మహమ్మద్ షమీ విన్నింగ్ షాట్‌తో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. అంతకుముందు 45/3 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన సెంట్రల్ జోన్.. రెండో ఇన్నింగ్స్‌లో 50.2 ఓవర్లలో 158 పరుగులకు కుప్పకూలింది. హర్ష్ దూబే(24) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఈస్ట్ జోన్ బౌలర్లలో ముఖేష్ కుమార్(4/44) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ(3/56) మూడు వికెట్లు పడగొట్టాడు. అభిజిత్ సర్కార్, అనుకుల్ రాయ్, ఖురైషి తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సెంట్రల్ జోన్.. 80.1 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. రింకూ సింగ్(88 బంతుల్లో 8 ఫోర్లతో 60) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. ఆర్య జుయల్(113 బంతుల్లో 6 ఫోర్లతో 46) హాఫ్ సెంచరీ చేజార్చుకున్నాడు. ఈస్ట్ జోన్ బౌలర్లలో ముఖేష్ కుమార్(3/56), అభిజిత్ సర్కార్(3/38) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, మహమ్మద్ కౌనైన్ రెండేసి వికెట్లు తీసారు. అనంతరం ఈస్ట్ జోన్ 57 ఓవర్లలో 266 పరుగులకు ఆలౌటైంది. వైభవ్ సూర్యవంశీ (81 బంతుల్లో 7 ఫోర్లు, 7 సిక్స్‌లతో 92)తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. అభిమన్యు ఈశ్వరన్(69) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. వైభవ్ ఔటైన తర్వాత తొలి ఇన్నింగ్స్‌లో ఈస్ట్ జోన్ ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూలింది. రెండో ఇన్నింగ్స్‌లో సెంట్రల్ జోన్ 158 పరుగులకు ఆలౌటైంది.

# నవీన్, మూసా హ్యాట్రిక్

## - డబ్ల్యూఆర్‌సీ3 రేసులో వరుసగా పోడియం ఫినిష్



**హైదరాబాద్ :** ఎఫ్ఐఏ (ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డి ఆటోమొబైల్) వరల్డ్ ర్యాలీ చాంపియన్‌షిప్స్ (డబ్ల్యూఆర్‌సీ)లో హైదరాబాద్ డ్రైవర్ నవీన్ పులిగిల్ల హ్యాట్రిక్ సాధించాడు. వరుసగా మూడోసారి పోడియం ఫినిష్ ప్రదర్శన కనబరిచిన నవీన్.. సీనియర్ డ్రైవర్ మూసా షెరిఫ్‌తో కలిసి జోరు కొనసాగించాడు. మంగళవారం ముగిసిన 11వ రౌండ్ ర్యాలీ డెల్ పరాగ్వేలో నవీన్, మూసా జోడీ మూడో స్తానంలో నిలిచారు. డ్యూరాన్ రేసింగ్ తరఫున బరిలోకి దిగిన నవీన్, మూసా.. 22 కఠిన రెడ్ గ్రావెల్ స్పెషల్ స్టేజ్‌లతో 357.64 కిమీ దూరాన్ని 5 గంటల 10 నిమిషాల 54.9 సెకన్లలో పూర్తి చేసి మూడో స్థానంలో నిలిచారు. అన్ని విభాగాల్లో 58 కార్లు పోటీపడగా, 44 కార్లు మాత్రమే ర్యాలీని పూర్తి చేశాయి.

## మూడు సినిమాలతో
# మమిత బైజు హ్యాట్రిక్

'ప్రేమలు'తో ఒక్కసారిగా యూత్ క్రష్‌గా మారిన మమితా బైజు .. ఇప్పుడు ఇండస్ట్రీలో క్రేజీ హీరోయిన్‌గా మారింది. తన క్యూట్‌నెస్‌తో కట్టిపడేసే ఈ మలయాళ ముద్దుగుమ్మ.. తాజాగా భారతీయ సినీ చరిత్రలోనే ఎవరూ సాధించని ఒక అరుదైన మైలురాయి చేరుకుంది. కేవలం 29 రోజుల వ్యవధిలో ఈ అమ్మడు నటించిన మూడు సినిమాలు వరుసగా రూ.200 కోట్లకుపైగా వసూలు చేసి.. హ్యాట్రిక్ కొట్టిన తొలి భారతీయ నటిగా చరిత్ర సృష్టించింది. ఎన్నో వాయిదాల తర్వాత జులై 23న వచ్చిన 'జననాయగన్' విజయాన్ని అందుకుంది. విజయ్ నటించిన చివరి చిత్రం కావడంతో భారీ అంచనాలు ఉండడంతో బాక్సాఫీస్ వద్ద ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇందులో మమిత.. విజ్జి పాత్రలో ఆకట్టుకుంది. సూర్య కథానాయకుడిగా విశ్వనాథ్ అండ్ సన్స్..: భారీ చిత్రం విడుదలైన కొద్దిరోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.240 కోట్ల గ్రాస్‌తో ఘన విజయం సాధించింది. ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాలో మమిత నటన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అల్లరి చేసే పిల్లగా ఆకట్టుకున్న ఆమె.. అమ్మగానూ హృదయానికి హత్తుకునే నటనతో మెప్పించింది. బె÷-లతెహోమ్ కుటుంబ యూనిట్..: నివిన్ పౌలీతో కలిసి మమిత నటించిన ఈ మలయాళ చిత్రం ఆగస్టు 21న విడుదలై సంచలనం విజయం అందుకుంది. ఇప్పటికే రూ.200 కోట్ల మార్క్ దాటి రూ.250 కోట్ల దిశగా దూసుకుపోతోంది. దీన్నే తెలుగులో సెప్టెంబరు 4న విడుదల చేయనున్నారు.



# నవంబర్ 27న మైసా విడుదల
## రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్

కథానాయిక రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' రవీంద్ర పుల్లె తెరకెక్కిస్తున్నారు. తాజాగా చిత్రబృందం ఈ సినిమా విడుదల తేదీని ఖరారు చేసింది. ఈ చిత్రాన్ని నవంబరు 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ రిలీజ్ డేట్ ప్రకటన సందర్భంగా మేకర్స్ పంచుకున్న క్యాప్షన్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సహజంగానే ఆమె దృఢమైనది.. ఎంచుకున్న మార్గంలో భయం లేనిది.. చెక్కుచెదరని ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. మునుపెన్నడూ చూడని విధంగా 'మైసా' ప్రపంచంలో రష్మికను చూసేందుకు సిద్ధంగా ఉండండి అంటూ చిత్ర బృందం సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసింది. మునుపెన్నడూ లేని విధంగా రష్మిక ఈ సినిమాలో పూర్తిస్థాయి యాక్షన్ పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'రణబాలి. రష్మిక కథానాయిక. పెళ్లి తర్వాత వీళ్లిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. దసరా కానుకగా అక్టోబరు 16న ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు ఇటీవలే చిత్ర బృందం స్పష్టం చేసింది.




# టాక్సిక్‌కు హాఫ్ స్టార్ రేటింగ్
## లెటర్ బాక్స్‌లో మహేశ్ బాబు తనయుడు గౌతమ్

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు కుమారుడు గౌతమ్ ప్రముఖ సోషల్ మీడియా రేటింగ్ యాప్ లెటర్‌బాక్స్ ద్వారా ఇచ్చిన సినిమా రేటింగ్‌లు ప్రస్తుతం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. యశ్ హీరోగా నటించిన 'టాక్సిక్' సినిమాకు గౌతమ్ కేవలం హాఫ్ స్టార్ (0.5) ఇవ్వడం, అలాగే తన తండ్రి మహేష్ బాబు సినిమాలకే కాకుండా ఇతర స్టార్ హీరోల చిత్రాలకు ఇచ్చిన రేటింగ్‌లు నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. గౌతమ్ లెటర్‌బాక్స్ ప్రొఫైల్ ప్రకారం.. అతను ఇప్పటివరకు వివిధ భాషలు మరియు జోనర్లకు చెందిన 400లకు పైగా సినిమాలను వీక్షించినట్లు తెలుస్తోంది. అయితే ఇతరులతో సంబంధం లేకుండా, సినిమాల కంటెంట్‌ను బట్టి స్వతంత్రంగా రేటింగ్‌లు ఇవ్వడం ఈ డిబేట్‌కు ప్రధాన కారణమైంది. తన తండ్రి మహేష్ బాబు నటించిన కల్ట్ క్లాసిక్స్ 'పోకిరి' మరియు '1: నేనొక్కడినే' సినిమాలకు గౌతమ్ 5 నక్షత్రాల రేటింగ్ ఇవ్వగా, 'బ్రహ్మోత్సవం' చిత్రానికి కేవలం 1 స్టార్ మాత్రమే ఇచ్చాడు. అలాగే 'నిజం', 'వంశీ' చిత్రాలకు 2 చొప్పున రేటింగ్ ఇచ్చాడు. కేవలం టాలీవుడ్ మాత్రమే కాకుండా పాన్-ఇండియా మరియు హాలీవుడ్ సినిమాలపై కూడా గౌతమ్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు. 'బాహుబలి 2' చిత్రానికి 5 స్టార్లు ఇవ్వగా, 'పెళ్లిచూపులు', 'సీతారామం' సినిమాలకు 4.5 రేటింగ్ ఇచ్చాడు. మరోవైపు, యశ్ 'టాక్సిక్' చిత్రంతో పాటు విజయ్ దేవరకొండ 'లైగర్' మూవీకి కూడా అర నక్షత్రం రేటింగ్ ఇవ్వడం విశేషం. ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడీ' చిత్రానికి 2.5 రేటింగ్ ఇచ్చాడు. ఇక సినిమా కుటుంబానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, బంధుప్రీతికి తావు ఇవ్వకుండా సినిమాలోని కంటెంట్ ఆధారంగా నిజాయితీగా రేటింగ్‌లు ఇస్తున్నాడని కొందరు నెటిజన్లు గౌతమ్‌ను ప్రశంసిస్తుంటే, మరికొందరు సెలబ్రిటీ కుటుంబాల నుంచి ఇలాంటి బహిరంగ రేటింగ్‌లు రావడం పట్ల భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. సెలబ్రిటీల పిల్లలు అయినంత మాత్రాన వారి వ్యక్తిగత అభిప్రాయాలు, సినిమా రుచి ఇతరులలాగే ఉండటంలో తప్పులేదని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.






## కరీనా కపూర్ క్రైమ్ థ్రిల్లర్ 'దయారా'

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కరీనా కపూర్ ఖాన్ మరియు టాలెంటెడ్ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా క్రైమ్ థ్రిల్లర్ 'దయారా'. ప్రముఖ దర్శకురాలు మేఘనా గుల్జార్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ చిత్రంలో కరీనా కపూర్ ఖాన్ డీసీపీ అజూని కోహ్లీగా, పృథ్వీరాజ్ సుకుమారన్ డీసీపీ రామన్ కుమార్‌గా ప్రత్యర్థి పోలీసు అధికారులుగా కనిపించనున్నారు. చట్టం వర్సెస్ న్యాయం, నకిలీ ఎన్‌కౌంటర్ల నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ అయిన రామన్ కుమార్‌పై మరో పోలీసు అధికారి అజూని కోహ్లీ దర్యాప్తు చేసే తీవ్రమైన సన్నివేశాలతో ట్రైలర్ ఎంతో ఆసక్తికరంగా సాగింది. జంగ్లీ పిక్చర్స్ మరియు పెన్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను మేఘనా గుల్జార్ యదార్థ ఘటనల ఆధారిత సీరియస్ డ్రామాగా మలిచారు. సస్పెన్స్ మరియు హై-వోల్టేజ్ డ్రామాతో కూడిన ఈ క్రైమ్ థ్రిల్లర్ ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ 18న విడుదల కానుండగా, ప్రస్తుతం ఈ ట్రైలర్ సినీ వర్గాల్లో భారీ అంచనాలను పెంచేసింది.



# మారెమ్మ ట్రైలర్ విడుదల

మాస్ మహారాజ రవితేజ సోదరుడి తనయుడు మాధవ్ భూపతిరాజు ప్రధాన పాత్రలో తెరకెక్కిన విలేజ్ యాక్షన్ డ్రామా 'మారెమ్మ' ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వచ్చిన టీజర్‌తో సినిమాపై ఆసక్తిని పెంచిన చిత్రబృందం.. ఇప్పుడు ట్రైలర్ ద్వారా కథకు సంబంధించిన మరిన్ని ఆసక్తికర అంశాలను ప్రేక్షకులకు పరిచయం చేసింది. గ్రామీణ నేపథ్యం, దైవ విశ్వాసాలు, మూఢనమ్మకాలు, యాక్షన్ అంశాలను మేళవిస్తూ ఈ సినిమాను తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. కథ విషయానికి వస్తే.. ఓ సంక్షోభంలో చిక్కుకున్న గ్రామస్తులు తమ గ్రామ దేవత మరెమ్మ తల్లిపై నమ్మకం పెట్టుకుంటారు. అయితే అమ్మవారికి సంబంధించిన పవిత్రమైన ఎద్దు అనూహ్యంగా కనిపించకుండా పోవడంతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనలు మొదలవుతాయి. ఆ ఎద్దు అదృశ్యం కావడం వెనుక ఏదో పెద్ద కారణం ఉందని గ్రామస్తులు భావిస్తారు. ఈ పరిణామాల నేపథ్యంలో యువ కథానాయకుడిపై ఆ ఎద్దును వెతికి తీసుకురావాల్సిన బాధ్యత పడుతుంది. ఎద్దు కోసం అతడు చేసే అన్వేషణ క్రమంలో ఎన్నో ఊహించని పరిణామాలు ఎదురవుతాయి. గ్రామంలో పాతుకుపోయిన నమ్మకాలు, స్థానిక రాజకీయాలు, ఆధిపత్య పోరాటాలు అతడి ప్రయాణాన్ని మరింత ప్రమాదకరంగా మారుస్తాయి. ఈ క్రమంలో హీరో పలు హింసాత్మక సంఘర్షణల్లో చిక్కుకున్నట్లు ట్రైలర్‌లో చూపించారు.అయితే 'మారెమ్మ' కథలో అసలు మిస్టరీ ఏమిటన్నది మాత్రం ట్రైలర్‌లో పూర్తిగా రివీల్ చేయలేదు. పవిత్రమైన ఎద్దు ఎందుకు కనిపించకుండా పోయింది? దాని వెనుక ఎవరి హస్తం ఉంది? హీరో ఎదుర్కొనే సమస్యలకు, గ్రామ దేవత నమ్మకాలకు ఉన్న సంబంధం ఏమిటి? అనే ప్రశ్నలను అలాగే ఉంచుతూ ట్రైలర్‌ను ఆసక్తికరంగా కట్ చేశారు.ముఖ్యంగా గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించే విజువల్స్, యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తున్నాయి. ఉత్కంఠభరితమైన సన్నివేశాలకు బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత బలాన్ని చేకూర్చింది. సాధారణ విలేజ్ డ్రామాకు భిన్నంగా దైవ విశ్వాసం, గ్రామీణ ఆచారాలు, మిస్టరీ, యాక్షన్ అంశాలను కలిపి కథను నడిపించినట్లు తెలుస్తోంది.

## ఆ చీరకట్టు నా కెరీర్‌లోనే అత్యంత 'ఆల్ఫా' నిర్ణయం: అల్లు అర్జున్

'పుష్ప' చిత్రంతో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సినిమాలో ఆయన నటన, మేనరిజమ్స్ ఎంతగా ఆకట్టుకున్నాయో, తిరుపతి గంగమ్మ జాతర నేపథ్యంలో వచ్చే సీక్వెన్స్‌లో ఆయన ధరించిన స్త్రీ వేషధారణ కూడా అంతే సంచలనం సృష్టించింది. తాజాగా ప్రతిష్ఠాత్మక 'ఫోర్బ్స్ ఇండియా' మ్యాగజైన్ కవర్‌పై స్థానం సంపాదించిన అల్లు అర్జున్, ఈ సందర్భంగా ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆ ఐకానిక్ లుక్ వెనుక ఉన్న శ్రమను, తన ఆలోచనలను పంచుకున్నారు.



ఈ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ మాట్లాడుతూ.. "ఒక కమర్షియల్ మాస్ హీరో ఇలాంటి డీ గ్లామరైజ్డ్, మహిళా తరహా గెటప్‌లో కనిపించడానికి సాధారణంగా ఇష్టపడరు. కానీ, ఒక నటుడిగా నా కంఫర్ట్ జోన్‌ను దాటి కొత్తదనం చూపించాలనుకున్నాను. నా మొత్తం కెరీర్‌లోనే అత్యంత 'ఆల్ఫా' (ధైర్యంతో కూడిన) నిర్ణయం ఏదైనా ఉందంటే అది 'పుష్ప'లో చీరకట్టుకుని, స్త్రీ వేషధారణ వేయడమే" అని స్పష్టం చేశారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com